తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం డిసెంబర్ 8 2025 | సంపుటి :03 | సంచిక :158 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

## ఇండిగో వ్యవహారం..

### ప్రయాణికులకు తీవ్ర మానసిక క్షోభ: కేంద్ర మంత్రి




ఇండిగో కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలతో ప్రయాణికులు ఎంతో మానసిక క్షోభకు గురయ్యారని పౌరవిమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ అన్నారు. పేజి 2లో

## సామూహిక గీతా పారాయణం.. లక్షలాది మంది హాజరు!



2లో

## సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు: రాజ్‌నాథ్ సింగ్



లేహ్: 'సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యవసర సమయాల్లో సత్వరం స్పందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో రూ.5000 కోట్లతో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన 125 ప్రాజెక్టులను ఆదివారం ఆయన జాతికి అంకితం చేశారు. పేజి 2లో

# నిన్నటి వరకు ఒక లెక్క..

## గ్లోబల్ సమిట్ తర్వాత మరో లెక్క: రేవంత్‌రెడ్డి




- ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.
- ఓటుతో ఆశీర్వదించిన నాలుగు కోట్ల మంది ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.
- రెండేళ్ల ప్రస్థానంలో తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు అహర్నిశలూ

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు.. ముఖ్యమంత్రిగా తనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జాతి కోసం.. జనహితం కోసం.. కలలు కనాలంటే ధైర్యం, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సరిగ్గా రెండేళ్ల క్రితం తనకు ధైర్యమిచ్చి ఓటుతో ఆశీర్వదించిన నాలుగు కోట్ల ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల ప్రస్థానంలో అహర్నిశలూ అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించినట్లు పేర్కొన్నారు. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోసినట్లు సీఎం పేర్కొన్నారు.

పేజి 2లో ▶

## గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు: కిషన్‌రెడ్డి



- ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.
- రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.

2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ముస్తాబైన హైదరాబాద్



- సన్నాహాలు: దేశ, విదేశాల ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ నగరం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ కోసం ముస్తాబైంది.
- ఏర్పాట్ల లక్షణం: అత్యాధునిక టెక్నాలజీ హంగులు మరియు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపుతో ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి.
- ప్రదర్శనలు: ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారుల వద్ద హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు మరియు ఆధునిక విజువల్ ఎఫెక్ట్‌లతో పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టించారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ నగరం ముస్తాబైంది. ఓ వైపు అత్యాధునిక టెక్నాలజీ హంగులు.. మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపుతో ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమిట్ వేదిక.. ఇలా అన్ని చోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు, ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టించారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు



వెంకటాచలం: తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుతో.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై నెల్లూరు జిల్లా వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. చవటపాలెం సొసైటీ ఛైర్మన్ రాధాకృష్ణమనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఉడుపిలోని శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్



- ఉడుపి పర్యటన: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు.
- కార్యక్రమం: 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఉడుపి: కర్ణాటకలోని ఉడుపిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో భగవద్గీత గొప్పతనాన్ని వివరించేందుకు ఏర్పాటు చేసిన 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పవన్ హాజరయ్యారు. ఉడుపిలో శ్రీకృష్ణ దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు. "ధర్మాన్ని మీరు కాపాడితే.. అది మిమ్మల్ని కాపాడుతుంది. నా గోశాలలో 60 ఆవులు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఆవులను సంరక్షించేందుకు ముందుకు రావాలి" అని పవన్ విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 9న 'విజయ్ దివస్' ఘనంగా నిర్వహించాలి: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ దీక్ష ఫలించిన డిసెంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా 'విజయ్ దివస్' వేడుకలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ సంబరాలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కేసీఆర్ 2009, నవంబర్ 29న నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ దీక్ష ఫలించిన రోజున రాష్ట్ర వ్యాప్తంగా 'విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రయాణికుల రద్దీ.. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు



- కారణం: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.
- ప్రారంభ స్థానాలు: ఈ రైళ్లు చర్లపల్లి మరియు హైదరాబాద్ నుంచి నడవనున్నాయి.

హైదరాబాద్: రద్దీ దృష్ట్యా ఇండియన్ రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ఈ ప్రత్యేక రైళు నడవనున్నాయి. చర్లపల్లి-యలహంక, చర్లపల్లి-షాలిమార్ మధ్య 4 ప్రత్యేక రైళ్లు, హైదరాబాద్-కొట్టాయం, చర్లపల్లి-హెచ్.నిజాముద్దీన్ మధ్య 4 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఏపీలోని పలు రైల్వేస్టేషన్ల మీదుగా పలు రైళ్లు ప్రయాణించనున్నాయి. ప్రత్యేక రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయాన్ని రైల్వేశాఖ కల్పించింది. పేజి 2లో

## కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్.. 11న ప్రత్యేక సమావేశం




కడప: కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ రెండు రోజుల కిందటే కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో.. పేజి 2లో

# సంపాదకీయం

## దైవసన్నిధిలో నేరాలకు జగన్ వత్తాసు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం విలేఖరుల సమావేశంలో చెప్పిన మాటలు, చేసిన ఆరోపణలను బట్టి... రాష్ట్ర ప్రజలు పుట్టెడు కష్టాలలో ఉన్నారని ఎవరైనా నమ్మాల్సిందే! అంతేకాదు, గత ఎన్నికలలో కూటమి నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆయనకు 11 సీట్లే ఇచ్చి అన్యాయం చేశారన్న భావన కూడా కలుగుతుంది. 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్న తన కలలను కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లతో కల్లలు చేశారన్న ఉక్రోషం కూడా ఆయన మాటల్లో కనిపించింది. సుదీర్ఘంగా 2 గంటలా 43 నిమిషాల పాటు సాగిన విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ నిజమా? అన్న అనుమానం కించిత్ కూడా రాకుండా ఆయన తనలోని నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఇలా గంటలకొద్దీ విలేఖరుల సమావేశాలు నిర్వహించేవారు. అయితే, ఆయన మధ్య మధ్యలో పిట్ట కథలు చెబుతూ విలేఖరులకు బోర్ కొట్టకుండా ఉత్తేజపరిచేవారు. ఈ చాతుర్యం జగన్‌లో లేనందున సదరు సమావేశానికి హాజరైన విలేఖరులకు కచ్చితంగా బోర్ కొట్టి ఉంటుంది. అయినా ఆయన తాను చెప్పాలనుకున్న వాటిని చిత్ర విచిత్ర హావభావాలతో చెప్పుకొన్నారు. ఒక నార్సిసిస్టిక్ పర్సనాలిటీ నోటి వెంట వెలువడిన అసత్యాలను, అర్ధసత్యాలను పట్టించుకోవడం ఎందుకులే అనుకోకుండా కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఆ వెంటనే స్పందించి జగన్‌రెడ్డికి బదులిచ్చారు. ఇంతవరకు జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. అయితే, జగన్‌రెడ్డి తనలోని అక్కసును దాచుకోకుండా మధ్య మధ్యలో వెళ్లగక్కారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను, ఆయన బంధువు గోపీనాథ్ జెట్టి అనే ఐజీ స్థాయి అధికారిని 'వాడూ వీడూ' అని సంబోధించడం ద్వారా తనలోని కక్షను ఆయన ప్రదర్శించారు. ఇదే పని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చేసి ఉంటే బీసీ వర్గానికి చెందిన, అది కూడా యాదవ కులానికి చెందిన అధికారులను అవమానించారని నీలి మీడియా, కూలి మీడియా గగ్గోలు పెట్టి ఉండేది. గత ప్రభుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా అవినీతికి పాల్పడిన ఆరోపణలపై ఒకరిద్దరు అధికారులు విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో... 'దళిత అధికారులపై కక్ష ఏమిటి?' అని ఇదే నీలి, కూలి మీడియా వాపోవడం చూశాం. జగన్మోహన్‌రెడ్డి తనలోని నటనా కౌశలాన్ని ఎంతలా బయటకు తీసినా మధ్య మధ్యలో తన నిజ స్వరూపాన్ని దాచుకోలేకపోతున్నారు. ఫలితంగా అవతలి వారిని ఏక వచనంతో 'వాడూ వీడూ' అనీ సంబోధిస్తుంటారు. విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలను ఎంత మంది నమ్మారో తెలియదుగానీ... విలేఖరులు మాత్రం బాధితులయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ఉపన్యాసం మొదలుపెడితే ఎంత తొందరగా వదిలిపెడతారా? అని ఎదురుచూస్తానని ఆయన పార్టీకే చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఎక్కడో చెప్పినట్టు గుర్తు! సొంత పార్టీ వారే భరించలేని ఆయన ఉపన్యాసాలను విలేఖరులు నిర్బంధంగా భరించాల్సి రావడం విషాదమే!

**బొక్కలో వేయాల్సింది ఎవరిని?**

జగన్ నోటి వెంట వెలువడిన కొన్ని ఆణిముత్యాల గురించి ఇప్పుడు చర్చించుకుందాం! ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుతున్నారు. నిజంగా అలా చేయవలసి వస్తే ఈ దేశంలో ఒక్క రాజకీయ నాయకుడు కూడా బయట తిరగలేరు. అందరూ జైల్లోనే ఉండాలి. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం అనుభవించిన జగన్‌రెడ్డి కూడా అమలు చేయలేకపోయిన ఎన్నికల హామీలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనది మద్య నిషేధం! ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడంకోసం ప్రజలు కోరుకున్నా కోరుకోకపోయినా నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం మన దేశంలోని నాయకులకు పరిపాటి అయింది. అధికారం అప్పగిస్తే స్వర్గాన్ని దివి నుంచి భువికి తీసుకు వస్తామని చెబుతారు. అందరికీ అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతారు. నిజానికి ప్రజలు అవేవీ నమ్మరు. అప్పటి పరిస్థితులను బట్టి తాము ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఎంచుకుంటారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇదే చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దిమ్మ తిరిగి బొమ్మ కనపడటంతో 164 సీట్లలో కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డికి 11 సీట్లే ఇచ్చారు. ప్రజల తీర్పు ఈ విధంగా ఉండబోతోందని చంద్రబాబుగానీ, జగన్‌రెడ్డిగానీ ఊహించలేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆరాటంతో ప్రజలు కోరుకోకపోయినా చంద్రబాబు అనవసర వాగ్దానాలు చేశారు. అయితే ప్రజలు వాటిని నమ్మి ఆయన పార్టీకి ఓట్లు వేయలేదు. 2019 ఎన్నికల్లో నమ్మి అధికారం కట్టబెడితే జగన్‌రెడ్డి అరాచకంగా పాలించారన్న కోపంతోనే ప్రజలు కూటమికి కనీవినీ ఎరుగని మెజారిటీ ఇచ్చారు. ఈ వాస్తవాన్ని విస్మరించి, హామీలు అమలుచేయనందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుకోవడం విడ్డూరంగా ఉంది. అవినీతి ఆరోపణలపై కొంత కాలం జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి తనవలే మిగతా నాయకులు కూడా జైలు జీవితం గడపాలని కోరుకుంటున్నట్టు ఉంది. అందుకే కాబోలు, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తాడూ బొంగరం లేని స్కిల్ కేసులో జైల్లో పెట్టించారు. హామీలు అమలు చేయని వారిని బొక్కలో వేయాలన్న జగన్‌రెడ్డి ఫిలాసఫీ ప్రకారమైతే ఓటర్లను కూడా జైల్లో పెట్టాలి. ఎన్నికల సందర్భంగా చాలామంది అన్ని పార్టీల నుంచీ డబ్బు తీసుకుంటున్నారు. చివరికి ఏదో ఒక పార్టీకే ఓటేస్తున్నారు కదా? డబ్బు తీసుకొని ఓటు వేయకపోవడం నేరమే కదా? తమకు ఇష్టం లేని పార్టీ నుంచి డబ్బు తీసుకోకూడదు కదా? యథా రాజా తథా ప్రజా అన్నట్టుగా ఇప్పుడు అందరూ తప్పు చేస్తున్నారు. అధికారంలోకి రావాలన్న తపనతో నాయకులు అలవికాని హామీలు ఇస్తుండగా, మా ఓటు మీకే అని నమ్మబలికి అన్ని పార్టీల నుంచి ప్రజలు డబ్బు తీసుకుంటున్నారు. ఎవరు ఎవరిని మోసం చేశారంటే ఏం చెప్పగలం? ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌ను బొక్కలో వేయాలన్న జగన్ డిమాండ్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు.

**మద్యం పాపం... మీది కాదా?**

రాజకీయ నాయకుల మాటలు తాము చేసేది సంసారం, ఇతరులు చేసేది వ్యభిచారం అన్నట్టుగా ఉంటాయి. ఈ విషయంలో జగన్‌రెడ్డి మాత్రం పీహెచ్‌డీ చేశారు. రాజకీయ నాయకుడిగా ఆయనకు ఉన్న అనుభవం తక్కువే. అయినప్పటికీ సుదీర్ఘ అనుభవం ఉన్నవారు కూడా ఆయన ముందు దిగదుడుపే. అధికారంలో ఉన్నప్పుడు ఆయినదానికీ కానిదానికీ కేసులు కట్టించి గిట్టనివారిని జైళ్లలో కుక్కిన ఆయన... ఇప్పుడు తన వాళ్లను వెనకేసుకురావడానికి విఫలయత్నం చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మద్యం సరఫరాలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన విషయం అందరికీ తెలిసిందే! అయినా... 'మద్యం విషయంలో కేసు పెట్టడానికి ఏముంది? ఏమీ జరగని చోట కేసు కట్టి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కసిరెడ్డి వంటి వారిని జైల్లో పెట్టడం ఏమిటి?' అని అమాయకంగా ప్రశ్నించే ప్రయత్నం చేయడమే జగన్‌రెడ్డిలోని గడుసుదనానికి నిదర్శనం. ఈ కేసులో తీగ లాగుతున్న కొద్దీ డొంకలు కదులుతున్నాయి. మద్యం కుంభకోణం మూలాలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నాయని ప్రస్తుతానికి ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ కేసు లోతుల్లోకి వెళుతున్న కొద్దీ దర్యాప్తు అధికారులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. పేద ప్రజలకు నాసిరకం మద్యం సరఫరా చేసి వారి ఆరోగ్యంతో ఆటలాడుకున్న పాలకుల వికృత మనస్తత్వానికి ఈ కేసు ఒక మచ్చు తునక. దేశ చరిత్రలో ఈ స్థాయిలో మద్యం కుంభకోణం జరగలేదని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడిన ఈ వికృత క్రీడలో ఎందరినో పావులుగా చేశారు. వేల కోట్లను దోచుకున్నారు. ఈ క్రమంలో కొంత మంది ముఖ్య నాయకుడిని కూడా మోసం చేశారు. ఈ జాబితాలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. జగన్‌రెడ్డికి తెలియకుండా చెవిరెడ్డి కొన్ని వందల కోట్లు నొక్కేశారన్నది అధికారుల సమాచారం. ఈ కారణంగానే ప్రస్తుతం జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని బెయిలుపై బయటకు తీసుకురావడానికి జగన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదట! జగన్‌రెడ్డి కోసం తాము ఈ పాపం చేస్తే ఆయనే పట్టించుకోవడం లేదని చెవిరెడ్డి కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఈ కేసులో మరికొంత మంది ఇతర నిందితులు కూడా జగన్‌రెడ్డి తమను పట్టించుకోవడం లేదని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. ఈ కేసులో ఇంకెన్ని లోతులు ఉన్నాయో దర్యాప్తు అధికారులకే అంతుపట్టడం లేదు. ఇంతటి భారీ కుంభకోణంలో కూడా అసలు కేసు ఎక్కడుంది? అని జగన్‌రెడ్డి ప్రశ్నించడం అంటే అది గడుసుదనం కాక మరేమిటి? మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను కూడా జగన్ వెనకేసుకువచ్చే ప్రయత్నం చేశారు. ముందస్తు బెయిలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు సైతం నిరాకరించినప్పటికీ పిన్నెల్లి సోదరులను అన్యాయంగా ఇరికించారని జగన్‌రెడ్డి చెబుతున్నారుగానీ...

అధికారంలో ఉన్నప్పుడు వారు సాగించిన అరాచకాలను ప్రజలందరూ చూశారు. అధికారం శాశ్వతం అని నమ్మడం వల్లనే అధికారం పోయాక కేసులు తలకు చుట్టుకుంటున్నాయి. జగన్‌రెడ్డి 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయనతో పాటు ఆయన చుట్టూ ఉన్నవారు కూడా నమ్మారు. అందుకే హద్దు మీరి ప్రవర్తించి ఇప్పుడు తిప్పలు పడుతున్నారు. ఇప్పుడు కూటమికి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలూ అదే బాటలో పయనిస్తున్నారు. అది వారి ఖర్మ. ఎప్పుడో ఒకప్పుడు పాపం పండుతుంది.

# నిన్నటి వరకు ఒక లెక్క..

## గ్లోబల్ సమిట్ తర్వాత మరో లెక్క: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

**ఈ పథకాలు.. రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు**

రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామన్నారు. "ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి అదానీ, అంబానీల్లా వ్యాపార రంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రమని నమ్మి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టాం. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం మూల సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నాం. 'జయ జయహే తెలంగాణ' అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చి గౌరవించాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, 500 రూపాయలకే గ్యాస్, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు.

ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క

స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి.. ఎక్కడ ఉండాలో లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశాం. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోశాం. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. భారతదేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశాం. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క. నిన్నటి వరకు ఒక లెక్క%ౌా% రేపటి తెలంగాణ గ్లోబల్ సమిట్ తర్వాత మరో లెక్క. నిన్న, నేడు, రేపు ప్రజల ఆశీర్వాదమే ఆయుధం.. ప్రేమాభిమానాలే సర్వం%ౌా% సహకారమే సమస్తం. తెలంగాణ ప్రజలు తోడుగా ఉన్నంత వరకు%ౌా% గొంతులో ఊపిరి ఉన్నంత వరకు%ౌా% తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదు. అందరికీ ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు" అని సీఎం తెలిపారు.

# గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నియంత పాలన, కుటుంబ పాలన చూశామన్నారు. వారి హయాంలో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని చెప్పారు. దీంతో కాంగ్రెస్ మాయ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారని పేర్కొన్నారు. హస్తం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. ఉచిత బస్సు, సన్న బియ్యం తప్ప మరేవీ అమలు కాలేదన్నారు."రాష్ట్రంలో గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చిందంతే. దోపిడీ మాత్రం ఆగలేదు. ఏ వర్గంలోనూ మార్పు రాలేదు. పది మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు? రాష్ట్రంలో భూములు అమ్మకపోతే పథకాలు అమలు చేయలేని పరిస్థితి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీలే.. అవి అక్రమాలకు పెద్దపీట వేస్తున్నాయి" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ప్రయాణికుల రద్దీ.. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు

మొదటి పేజీ తరువాయి

సోమవారం (రేపు) రాత్రి 9.45 గంటలకు చర్లపల్లి నుంచి హెచ్.నిజాముద్దీన్‌కు, 10న ఉదయం 4 గంటలకు హెచ్.నిజాముద్దీన్ నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలును నడపనున్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు చర్లపల్లి నుంచి యలహంకకు, ఈనెల 9న మధ్యాహ్నం ఒంటి గంటకు యలహంక నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలు బయల్దేరుతుంది. సోమవారం రాత్రి 9.35 గంటలకు చర్లపల్లి నుంచి షాలిమార్‌కు, ఈనెల 10న మధ్యాహ్నం 12.10 గంటలకు షాలిమార్ నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలు నడపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రేపు రాత్రి 9.50 గంటలకు హైదరాబాద్ నుంచి కొట్టాయానికి, ఈనెల 10న ఉదయం 7.45 గంటలకు కొట్టాయం నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు నడవనుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ముస్తాబైన హైదరాబాద్



మొదటి పేజీ తరువాయి

చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి నగరానికి వచ్చే జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చూపించనున్నారు. సచివాలయం వద్ద త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్‌తో రాష్ట్ర అభివృద్ధి తీరును, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించడానికి ప్రణాళిక రూపొందించారు.రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో డిస్ ప్లేలు ఏర్పాటు చేశారు. దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్.. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్‌తో ప్రదర్శించనున్నారు. హుస్సేన్ సాగర్‌లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత–రైతు ప్రధాన కార్యక్రమాలు, 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం వంటి ముఖ్య అంశాలను ప్రదర్శించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి సమిట్ వేదిక వరకు వెళ్లే రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ స్క్రీన్లపై భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి.. ఎంత దూరం.. వంటి వివరాలు పొందుపరిచారు. నగర వ్యాప్తంగా గ్లోబల్ సమిట్ లోగోతో తయారు చేయించిన 1500 రంగురంగుల జెండాలతో వేడుక వైభవాన్ని చాటనున్నారు. హైదరాబాద్ నగరంలో పది వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ గ్లోబల్ సమిట్‌కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. వాలంటీర్లు ప్రజలకు సమిట్ డైలీ షెడ్యూల్‌ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# ఇండిగో వ్యవహారం..

మొదటి పేజీ తరువాయి

వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితులకు బాధ్యులు ఎవరో గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**ఇండిగో సంక్షోభం.. రీఫండ్‌లపై కీలక ప్రకటన**

"ఇండిగో కొన్ని బాధ్యతలను నిర్వర్తించలేకపోయింది. ప్రయాణికులందరూ తీవ్ర మానసిక క్షోభను అనుభవించారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వ్యవహారంపై డీజీసీఏ ఇప్పటికే విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. అదేవిధంగా ఓ కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇండిగోకు నోటీసులూ జారీ చేసింది. టికెట్ అమ్మకాల విషయంలో అన్ని విమానయాన సంస్థలపై పరిమితులు విధించాం. నలుగురు సభ్యుల కమిటీ తన నివేదికను సమర్పించిన అనంతరం తగు చర్యలు తీసుకుంటాం" అని మురళీధర్ మొహోల్ తెలిపారు. మరోవైపు రవాణా, పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం.. ఇండిగో ప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులకు సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**డిసెంబరు 10 నాటికి సాధారణ స్థితికి..**

సిబ్బంది కొరత తదితర కారణాలతో కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ఏకంగా 1,600 విమాన సర్వీసులు రద్దు చేయగా.. శనివారం 800, ఆదివారం 650 సర్వీసులను రద్దు చేసింది. దీంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డిసెంబరు 10 నాటికి విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని సంస్థ తాజాగా ప్రకటించింది. రీఫండ్, లగేజీ అప్పగించే ప్రక్రియను ముమ్మరం చేసినట్లు వెల్లడించింది.

# సామూహిక గీతా పారాయణం.. లక్షలాది మంది హాజరు!

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఆదివారం శ్రీకృష్ణ నామస్మరణ, శంఖనాదాలతో మార్మోగింది. చారిత్రక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక గీతా పారాయణానికి లక్షలాది మంది హాజరయ్యారు. 'సనాతన సంస్కృతి సంసద్' అనే సంస్థ 'ఐదు లక్షల స్వరాలతో గీతా పారాయణం' పేరిట ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. బెంగాల్‌తోపాటు పరిసర రాష్ట్రాల ప్రజలు, వివిధ మతాలకు చెందిన సాధువులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చారు. దేశంలోనే ఇది అతిపెద్ద సామూహిక గీతా పారాయణమని భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**అంజనాద్రికి నృత్య నీరాజనం!**

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్, కేంద్రమంతి సుకాంత మజుందార్ తదితరులు పాల్గొని భగవద్గీత శ్లోకాలు పఠించారు. అనంతరం శాంతి, అహింసల గురించి మాట్లాడారు. రాష్ట్ర ఆధ్యాత్మిక వారసత్వాన్ని మరోసారి గుర్తుచేసేందుకు, పవిత్ర గ్రంథాల ద్వారా సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రద్దీ నిర్వహణ, భద్రత, అత్యవసర వైద్యసేవల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి 6.5 లక్షలమందికిపైగా హాజరైనట్లు భాజపా ప్రతినిధి అమిత్ మాలవీయ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

# సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు: రాజ్‌నాథ్ సింగ్

మొదటి పేజీ తరువాయి

సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడానికి ఈ ప్రాజెక్టులే ఉదాహరణలని అన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము, కశ్మీర్‌తోపాటు సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరంలలో వ్యూహాత్మకంగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బీఆర్‌వో నిర్మించింది. ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా జమ్ముకశ్మీర్‌లోని లేహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. మన సైనికుల శౌర్యం, ధైర్యం మనందరికీ స్ఫూర్తి అని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని అన్నారు. రోడ్డు నెట్‌వర్క్, రియల్ టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా తదితర సౌకర్యాలు మన సైనికులు మరింత వేగంగా, సమర్థంగా పని చేసేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికతను వినియోగించి, సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు 'బీఆర్‌వో'ను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

సాయుధ బలగాలతోపాటు బీఆర్‌వో సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల పౌరులు జాతీయ భద్రతలో భాగస్వాములవుతున్నారని కితాబిచ్చారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లద్దాఖ్‌లోని దర్బుక్– శ్యోక్– దౌలత్ బెగ్ ఓల్డి మధ్య 920 మీటర్ల పొడవున నిర్మించిన సొరంగం గురించి రాజ్ నాథ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని కొనియాడారు. వాతావరణపరంగా ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా దీనిని నిర్మించినట్లు చెప్పారు. అంతేకాకుండా హిమపాతాల సమయంలోనూ సైన్యం ఆయుధాలు రవాణా చేసేందుకు ఇది వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందన్నారు.

# కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్.. 11న ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి

**ఇవాళ జాయింట్ కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు.**




ఇటీవలే వైకాపా నేత సురేష్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న సురేష్ బాబును పదవి నుంచి తొలగించింది. డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంను నియమించారు. అయితే, మరో 5 నెలల్లో పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తున్న నేపథ్యంలో నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి తీర్మానాలు తప్పనిసరి అని భావించిన నేపథ్యంలో మేయర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్.. మేయర్ పదవి కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ పై సురేష్ బాబు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్ పైన ఈనెల 9న హైకోర్టు విచారణ జరపనుంది.

# వికసిత్ భారత్ గా... 2047 నాటికీ చేరుకుంటాము.

- గ్రామ స్వరాజ్యం సాధనకు బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను భళపర్చండి
- విభజించి పాలించే సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- రాహుల్ , సోనియాల పేరు చెబితే ఓటర్లు పారిపోతారని ఇందిరమ్మ పథకాలు అంటున్నారు
- టీఆరెఎస్, కాంగ్రెస్ లు గ్రామ పంచాయతీ లకు 3 వేల కోట్లు నష్టం చేశాయి
- కేంద్రం నిధులతో పంచాయతీ ల పాలనా
- అవాజ్ యోజన పేరు మార్పు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ
- బీజేపీ మద్దతు సర్పంచులకు రూ// 10 లక్షలు ఎంపీ నిధులు అందిస్తా
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**తెలుగు వెలుగు: (వికారాబాద్ డిసెంబర్ – 7)**

భారతదేశం సమగ్రాభివృద్దె లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పాలనా కొనసాగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా. విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వాంచారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ...2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, గ్రామ స్వరాజ్యం సాధిస్తేనే, సమగ్ర అభివృద్ధి సాధ్య పడుతుందని తెలిపారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే సర్పంచులు కేంద్రం ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. పంచాయతీ లకు రాష్ట్రము ఇచ్చే నిధులు స్వలపంగా ఉంటాయని 90% నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమచేస్తూ అభివృద్ధికి తొడ్పాటు అందించాలంటే బీజేపీ మద్దతు దారుల కె స్థానిక సంస్థల్లో ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తన నిద్దుల నుండి రూపాయలు 10 లక్షలు అదనంగా కేటాయించి మరింతగా అభివృద్ధికి



సహకారం అందిస్తాను అన్నారు. విభజించి పాలించే తత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని, ఆంగ్లేయుల ద్వారా పేటెంట్ పొందిన పార్టీ వారిధన్నారు. మోదీ పాలనను ప్రపంచంలోని 99% దేశాలు మద్దతుగా నిలుస్తే భారదేశం లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కొందరు దేశ వ్యతిరేకులు విబేధించడం సిగ్గు చెటని, మోదీ ముందు మోకాలు చెల్లక ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు రాహుల్, సోనియా ల ఫోటోలు తొలగించి ఇందిరమ్మ పేరున ట్యాగ్ చేసుకొని రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం కాలం వెళ్ళదిస్తుందని ఇద్దేవాచేశారు. తెలంగాణ ప్రజల భూములు, పన్నుల సొమ్మును కోళ్ల గొట్టడం లో కేసీఆర్ ను రేవంత్ రెడ్డి మించిపోయారని ఆరోపించారు. లక్షల కోట్లు దోపిడీకి పాల్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు ఖర్చు తో వారికీ అనుకూలంగా సోసియల్ మీడియాను వాడుతున్నారని, బీజేపీ సోసియల్ మీడియా ప్రచారంలో వెనుకాపొడ్డ మన్నారు. గత టీఆర్ఎస్, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం ద్వారా పంచాయతీ లకు వచ్చే రూ : 3000 వేల కోట్ల ను అడ్డుకున్నారని, సర్పంచ్ ఎన్నికలు సకాలంలో నిర్వహించడం చేతకాని దద్దమ్మలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తెలిపారు. ప్రాంతీయ పార్టీలకు, కాంగ్రెస్ పార్టీకి దేశంలో కాలం చెల్లిందని, ముస్లిమ్స్ సమాజం ను కాంగ్రెస్ సొంతం అని భావించడం వారి అవివేకమని, బీహార్ రాష్ట్రము లో 20% కంటే ఎక్కువగా ఉన్న మైనార్టీలు బిజెపికి పట్టం కట్టారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ లో ఒక్క ఎమ్మెల్యే గెలుపుతో...వాపును భలుపు గా భావించి సర్పంచ్ ఎన్నికలకు దిగిన రేవంత్ కోటరికి ఓటర్లు ఓడించడం కాయమన్నారు. రైతుల పొలాలను కోతుల బెండద నుంచి రక్షించేందుకు, వానరులను పట్టుకునే ట్రక్కులు పెడతామణి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్రం నిద్దుల తో బీజాపూర్ హైవే, తాండూర్ రోడ్డు తో పాటు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నందు అన్ని మండల కేంద్రాలకు కలిపే ప్రతీ రోడ్డు విస్తరణకు కేంద్రం నిధులతో వేస్తుందని వివరించారు. ఈ సమావేశాల్లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, వికారాబాద్ బీజేపీ నాయకులు వడ్ల నందు, మాధవ రెడ్డి, నరోత్తమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగుపేట గ్రామ పంచాయతీ గౌరవ సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు మెంబెర్స్ అభ్యర్థులకు మా విజ్ఞప్తి...

**– అభ్యర్థులకు సంగుపేట యువత తరపున సలహాలు, సూచనలు...**

– సంగుపేట మెయిన్ రోడ్డు హైవే దగ్గర వెల్కమ్ బోర్డును (గ్రామ పంచాయతీ -సంగుపేట, స్వాగతం -సుస్వాగతం ) ఏర్పాటు చేయాలి
– హైవే నుండి మన ఊరికి రావడానికి రాత్రి వేళల్లో స్థంబాలకు స్ట్రీట్ లైట్స్ లేక అంధకారములో చీకటిగా ఉంది.. కాబట్టి రాత్రి వేళల్లో అక్కడి నుండి వస్తున్న వారు ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో హై వే నుండి గుట్ట (ఎల్లమ్మ టెంపుల్ ) వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలి..

– మన గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కావాల్సిన అవసరాలను తీర్చి పాఠశాల అభివృద్ధి కి కృషిచేయాలి... త్వరలో శిథిలావస్థకు చేరుకుంటున్న స్కూల్ ను గ్రామంలోని గుట్ట పై ప్రభుత్వ స్థలంలో నూతన పాఠశాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి...
– నేరాల నియంత్రణకు మన గ్రామానికి కావాల్సినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి... గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలి.
– పురాతన డ్రైనేజిలను తీసేసి సీసీ బాక్స్ నాలాలను ఏర్పాటు చేయాలి.



– నివాస గృహల ఇబ్బందికరంగా ఉన్న కల్లు దుకాణాన్ని తీసేసి ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలి...
– ఎలాంటి వివక్ష బేధభిప్రాయం, స్వార్థం లేకుండా గ్రామానికి మంజూరైనా నిధులను సక్రమంగా వాడుతూ గ్రామంలోని సీసీ రోడ్లను వేయాలి..
– అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి..
– అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి
– చెరువులు, కుంటల అభివృద్ధితో పాటు కాలువలలో ప్రతియేట పూడిక తీసి వ్యవసాయనికి నీరందించాలి.
– వ్యవసాయ భూములకు వెళ్లేందుకు మట్టి రోడ్లును ఏర్పాటు చేయాలి..
– గ్రామంలోని దేవాలయాలు, చర్చి, మజీద్ లను బాగుచేయాలి.
– అన్ని పండుగలను ప్రతియేట గ్రామంలో ఘనంగా జరపాలి..
– అన్ని కులాలను గౌరవిస్తూ కుల వృత్తులను కాపాడాలి..
– యువతకు పెద్దపీట వేస్తూ... క్రీడాల్లో యువతను ప్రోత్సహించాలి... క్రీడా మైదానాన్ని మరింత బాగు చేసుకోవాలి.
– గ్రామంలోని ఎవరికైన ఆపద వస్తే వారికి అండగా నిలవాలి..
– ప్రతి నెల క్రమం తప్పకుండా గ్రామ సభలు నిర్వహిస్తు గ్రామ సమస్యలు, అభివృద్ధిపై చర్చించాలి..
– గ్రామంలో తాగునిటీ కోసం ఒక ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయాలి..

గమనిక : పైవన్నీ ప్రభుత్వ నిధులతో, దాతల సహకారంతో పూర్తి చేస్తారని ఆశిస్తున్నాం...
గ్రామ అభివృద్ధి కోసం... పనిచేసే నాయకుడికే పట్టం కడుదాం... మన గ్రామాన్ని అభివృద్ధి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం...

**సదా మీ సేవలో....**
**సుగ్రీవుడు ముదిరాజ్**
**సీనియర్ జర్నలిస్ట్**

# క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంచుతాయి..

**– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ లో ఉదయ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మార్షల్ ఆర్ట్స్, కరాటే పోటీలకు ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ కరాటే క్రీడలు మానసిక ధైర్యాన్ని నింపుతాయి అన్నారు. కరాటే నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుంది అన్నారు. కార్పొరేట్ విద్యావ్యవస్థలో ఉన్న మనము చదువుతోపాటు క్రీడలలో కూడా పోటీ తత్వాన్ని అలవర్చుకొని శారీరక ఉల్లాసాన్ని మానసిక ఉల్లాసాన్ని ఏర్పరచుకోవాలి అన్నారు. స్పోర్ట్స్ కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందవచ్చని అందుకోసం క్రీడల్ని ప్రత్యేక రంగాలుగా ఎంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎన్నికల విధులు నిర్లక్ష్యం చెయ్యండి

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశం.**



**తెలుగు వెలుగు: వికారాబాద్ డిసెంబర్-7**
జిల్లా లో మొదటి విడత ఎన్నికల సందర్బంగా ఎనిమిది మండలాల లో ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. మొదటి విడత తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్ కొడంగల్, దౌలతాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల మండలాలో తేదీ: 8/12/2025 నుండి 9/12/2025, రెండు రోజులు పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెండవ విడత కు సంబంధించి 7 మండలాలు వికారాబాద్, ధరూర్, మోమిన్ పేట్, నవాబ్ పేట్, బంట్వరం, మర్పల్లి, కోట్ పల్లి తేదీ : 11/12/2025 నుండి 12/12/2025, రెండు రోజులు పోస్టల్ బ్యాలట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మూడవ విడత 5 మండలాలకు పరిగి, పూడూర్, కుల్కచర్ల, చౌడాపూర్, దోమ మండలాలకు సంబంధించి 14/12/2025 నుండి 15/12/2025, రెండురోజులు ఆయా మండలాల ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# బిజెపి మహా ధర్నాకు కూకట్పల్లి నుండి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రెండేళ్లుగా అమలు కాని హామీలపై ప్రజావంచన చేస్తున్న కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహింవిహీన బీజేపీ మహాధర్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేడు హైదరాబాద్ ఇంధిరా పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు.
మహిళలకు నెలకు రూ. 2,500 హామీ ఎక్కడ, వృద్ధులకు ఇచ్చిన రూ. 4,000 పింఛన్ మాట ఏమైందీ,
రైతులకు, ఉద్యోగులకు, కూలీలకు ఇచ్చిన భరోసా



ఎందుకు నిలబెట్టలేకపోతున్నారు,విద్యుత్, ధరలు, పన్నులు అన్నీ పెంచి ప్రజలను కష్టాల్లోకి నెట్టేస్తున్నారన్నారు బిజెపి నాయకులు ధ్వజమెత్తారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని అమలు చేయని హామీలతో రెండేళ్లు గడిచినప్పటికీ ఎటువంటి ఉపశమనం లేకుండా ప్రభుత్వం విజయోత్సవాలు



జరుపుతానడం సిగ్గుచేటనీ ప్రజల కోసం, వాళ్ల హక్కుల కోసం బీజేపీ ఈ మహాధర్నాను నిర్వహించిందని చెప్పారు.
ఈ నిరసన కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాల నాయకులు, యువత, కూకట్పల్లి నియోజకవర్గంలోని బీజేపీ నాయకులూ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు.

# మూసాపేట్ గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కుకట్పల్లి**
కూకట్పల్లిలోని మూసాపేట్ గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో, సభాపతి పవన్ కుమార్ శర్మ కారకమలములచేత నిర్వహించిన అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత ఘనంగా జరిగింది.
కుమార్ గురుస్వామి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పూజలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.
అనంతరం రాజు స్వామి భజన పాటలు ఆప్రాంగణాన్ని ఆధ్యాత్మికతతో నింపాయి. అయ్యప్ప స్వామి భక్తిలో ఉన్న నియమం, నియంత్రణ, నిష్ట మనిషిని ధర్మమార్గంలో నడిపే శక్తి అన్నారు. ఇలాంటి మహాపడి పూజలు భక్తిని మాత్రమే కాదు, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వ భావాలను



పెంపొందిస్తాయనీ తెలియజేశారు. సేవాభావంతో ఈ మహోత్సవాన్ని చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, కుమార్ గురుస్వామి 18'వ పడి సందర్భంగా రాజేశ్వరరావు స్వామి శాలువాతో సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విద్యార్థి దశ నుండే శారీరక శ్రమ అవసరం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
విద్యార్థి దశ నుండే శారీరక శ్రమ అవసరమని అందుకోసం ప్రతి తరగతిని ఒక వ్యాయామ పాఠశాల, క్రీడా పాఠశాలగా తీర్చిదిద్దాలని డబ్ల్యూహెచ్వో సూచించిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి టిటిడి కళ్యాణ మండపంలో జపాన్ ఝూటోకాన్ కరాటే దూ కన్విన్ జూకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటల్ జీ కరాటే టోర్నమెంట్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో క్రీడా మైదానం ఉండాలని ఆదేశించి క్రీడా పరికరాలు అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తుందని అన్నారు. మార్కుల ప్రాతిపదికగా తల్లిదండ్రులు విద్యార్థులను చదివిస్తున్నారని ఆ విధానం విడనాడి క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పిల్లల జీవితాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తేతల ఉపేంద్ర రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.






# కృష్ణంరాజు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణీ

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అనపర్తి తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ చారిటీస్ మహిళా వృద్ధాశ్రమంలో కీర్తి శేషులు వలివర్తి కృష్ణంరాజు జ్ఞాపకార్థం వృద్ధ మహిళలకు భోజనాలు పంపిణీ చేశారు.ఆదివారం కృష్ణంరాజు కుమార్తె వలివర్తి లక్ష్మి ప్రవీణ సౌజన్యంతో వృద్ధులకు భోజనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా





వలివర్తి లక్ష్మి మాట్లాడుతూ మా తండ్రి కృష్ణంరాజు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో భోజనలు పంపిణీ చేయడం ఎంతో తృప్తిగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వలివర్తి శివ పార్వతి, గొట్టుముక్కల వెంకట నరసరాజు,అందే హర్షిక, అందే శ్రీ కంఠ సత్య హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన వికసిత్ భారత్ 2047ను నిర్మించడం ప్రధాని మోదీ కే సాధ్యం

» పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
ఆర్థిక శ్రేయస్సు, పారిశ్రామిక, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వంతో ప్రభావవంతమైన పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కె శక్తివంతమైన వికసిత్ భారత్ 2047ను నిర్మించడం సాధ్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, పి.జి.ఆర్.ఆర్.సి.ఈ.డి ఆడిటోరియంలో విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హరి చరణ్ అధ్యక్షత వహించగా ఆర్. కృష్ణయ్య తోపాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో. వి. బాలకిష్ట రెడ్డి, కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రో. బట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి అమర్ సింగ్ థిలావత్, ప్రముఖ న్యాయవాది కొండా లక్ష్మి కాంత్ రెడ్డి, సామజికవేత్త డా. డి. రాజ్ కుమార్ జాదవ్ తదితరులు వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. పేదరికం నిర్మూలనతోపాటు పౌరులకు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారించడానికి కీలకమైన సామాజిక అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి వికసిత్ భారత్ 2047 తోడ్పడుతుందని, విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ కూడా వికసిత్ భారత్ 2047 సాధించడానికి తమ వంతు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగమే మనకు అత్యున్నతం అని, దానికి అనుగుణంగానే పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి, మెరుగైన విద్య, ఆరోగ్య భారతం కోసం విజన్ 2047 ప్రణాళికలు రూపొందించి, కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా. పుట్ట పాండు రంగయ్య, సమన్వయ కార్యదర్శి జి. విజయ హరి చరణ్, కోశాధికారి రాజేందర్ నల్లారి తదితరులు పాల్గొన్నారు.

# మీ వాడిగా వస్తున్న.. ఆదరించి ఆశీర్వదించండి

» ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ అభ్యర్థి మాదాసి సంపత్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
మా దాసి సంపత్. అనే నేను.. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా.. మీవాడిగా, బిసి బిడ్డగా శనిగరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. మీ ముందుకు వచ్చాను.. 'లేడీ పర్స్" గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని శనిగరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాదాసి సంపత్ ఓటర్ మహాశయులను కోరారు. అంతకుముందు ఉదయం పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. మీ పాలకుడిగా. మీ ఇంటి. సేవకుడిగా. పదవి కోసం రాలేదు...... మన ఊరి ప్రగతి కోసం వచ్చాను. గెలిస్తే సర్పంచ్. అవుతా. కానీ. ఎప్పటికీ మీ మనిషి లాగానే ఉంటా. నా బలం. మీ నమ్మకం. నా లక్ష్యం. మన ఊరి అభివృద్ధి. అధికారం చేయడానికి కాదు. మీ ఆప్యాయతను. అందుకోవడానికి మీ ముందుకు వస్తున్నారని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

# అంతర్గత శక్తిని విలువైనదిగా భావించి ఆలోచనలను క్రమంగా సంరక్షించుకొండి



» ఉత్తమ నిర్ణయాలు తీసుకొని మీ విధిని మీరే రూపొందించుకోండి..
» దీదీ కృష్ణకుమారి ప్రేరణాత్మక ప్రసంగం

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
మీ విధిని మీరే రూపొందించుకోడానికి సరైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రపంచ మానవతావాది, ఆధ్యాత్మిక నాయకురాలు సాధు వాస్వానీ మిషన్ గ్లోబల్ అధిపతి దీదీ కృష్ణకుమారి పేర్కొన్నారు. దీదీ కృష్ణకుమారి హైదరాబాద్‌ను సందర్శించిన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల సాధు వాస్వానీ మిషన్, హైదరాబాద్‌లోని సాధు వాస్వానీ ఇంటర్నేషన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ సిక్ విలేజ్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో 'మీ విధిని రూపొందించండి - మీ మార్గాన్ని ఎవరు రూపొందిస్తారు? మీరు చేస్తారు' ("డిజైన్ యువర్ డెస్టిని హు షేప్స్ యువర్ పాథ్") అనే అంశంపై దీదీ కృష్ణకుమారి ప్రసంగించారు.
ఆద్యంతం ఆలోచనలకు దారితీసే విధంగా ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. మన గమ్యం ముందే రాయబడింది కాదు.. మనమే ప్రతి రోజూ తీసుకునే నిర్ణయాలతో దాన్ని నిర్మించుకుంటాం అని దీదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రతి చిన్న నిర్ణయం కూడా మన భవిష్యత్తు తీరు నిర్ణయిస్తుందని దీదీ కృష్ణకుమారి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక 'లైక్' రాకపోయినందుకు కలిగే బాధ నుంచి, ఒక కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అన్న నిర్ణయం వరకు జీవితం ఎప్పటికప్పుడు మన చేతుల్లోకి ఎన్నో ఎంపికలను అప్పగిస్తూనే ఉంటుందన్నారు. మన పరిస్థితులు మనల్ని నడపవు మనమే స్టీరింగ్ పట్టుకుంటే జీవితాన్ని నడిపించగలుగుతాం అని దీదీ గుర్తుచేశారు. ఉత్తమ నిర్ణయాలు తీసుకోవడానికి దీదీ కృష్ణకుమారి రెండు అలవాట్లను సూచించారు. మొదటిది..మన ఆలోచనలను క్రమంగా సంరక్షించుకోవడం. నేటి జీవన శైలిలో ఇతరులతో పోల్చుకోవడం, మన వద్ద లేనిదాన్ని కావాలనుకోవడం సహజమైపోయిందన్నారు. అయితే మనపై వచ్చే ఆరోపణలపై దృష్టి పెట్టకుండా, మనకు ఉన్న సన్నిహితుల ఆశీర్వాదాలపై కృతజ్ఞత వ్యక్తం చేసే భావనను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఆలోచన భవిష్యత్తుకు విత్తనమవుతుందని అన్నారు. మనమే జోక్యం చేసుకునే క్షణం నుంచే గమ్యం మారుతుంది అని దీదీ కృష్ణకుమారి పేర్కొన్నారు.
రెండో అలవాటు.. సమయాన్ని, అంతర్గత శక్తిని విలువైనదిగా భావించడం. ప్రతి రోజు మన జీవితం ఒక చిన్న నౌక లాంటిది. దానిలో ఏది పడితే అది పోస్తే అది మునిగిపోతుంది అని ఉదాహరణతో వివరించారు. వేలాదిమంది హాజరైన ఈ కార్యక్రమం అత్యంత ఆసక్తికరంగా, ఇంటరాక్టివ్‌గా సాగింది. పాల్గొన్న వారు పెద్ద ఎత్తున స్పందిస్తూ దీదీ కృష్ణకుమారి సందేశాన్ని అభినందించారు. ఎంతో ప్రేరణాత్మకంగా, ఆలోచనలకు నాంది పలికిన సాయంత్రం కోసం వారు కృతజ్ఞతలు తెలిపారు.సాధు వాస్వానీ మిషన్ ఆధ్యాత్మిక, నైతిక కార్యక్రమాలతో పాటు మానవతా సేవలో విస్తృతంగా పాల్గొంటుందని పేర్కొన్నారు.జీవిత ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకోవడం, అనవసర ఆందోళనలను తగ్గించడం, రోజులో కొద్ది నిమిషాలు అయినా నిశ్శబ్దంగా మనసుతో మనమే మాట్లాడుకోవడం వంటి అలవాట్లు మనలోని అపారశక్తిని వెలికి తీస్తాయని చెప్పారు. విధి ఒక్కసారిగా రూపుదాల్చేది కాదని, క్షణం క్షణంగా, ఆలోచన ఆలోచనగా, నిర్ణయం నిర్ణయంగా తయారవుతుంది అని దీదీ కృష్ణ తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్ ట్రస్టీలు డాక్టర్ హరీష్ మిర్చందాని, హీరా రూపానీ , హరి సాధ్వని, తరుణ్ దహిర్వేద్వాని తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే.. క్రమశిక్షణ చర్యలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
ఐనవోలు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో.. మాజీ మంత్రి వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లిదయాకర్ గారి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు తంపులమోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చందర్ రావు, స్థానిక ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాంమూర్తి పోలపల్లి నిన్న పార్టీ లైన్ దిక్కరించి సర్పంచ్, వార్డ్ నంబర్ గా నామినేషన్ వేసిన పంతిని గ్రామానికి సంబందించిన బరిగెల సదానందం మాజీ సర్పంచ్ ని, గద్దల రాములు వార్డ్ మెంబర్ అభ్యర్థిని, ఎండీ అమీర్ పాషాను వార్డ్ మెంబర్ అభ్యర్థులను గ్రామ శాఖ సస్పెండ్ చేసిన దానిని అమోధించి పార్టీ నుండి సస్పెండ్ చెయ్యడం జరిగిందని, పార్టీ సూచించి, బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కార్మిళ్ల విక్రమ్ రావుకి స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేసి గెలిపించాలని మండల నాయకులు ఇంచార్జిలు పిలుపునిచ్చారు. పార్టీ విషయంలో ఎవరు లైన్ దాటిన ఉపేక్షించేది లేదని, అందరు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముంజ కుమార్ స్వామి, మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు ఇంచార్జి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఓట్లు బీసీలకే.. అప్పుడే రాజ్యాధికారం

» అర శాతం ఉన్న రెడ్లు...90 శాతం ఉన్న బహుజనుల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరులో బీసీ అభ్యర్థినే గెలిపించాలి
» ఇక్కడ పోటీ కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య కాదు... రెడ్డి, బీసీల మధ్యనే..
» ముల్కనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ బిడ్డ దార్న శ్రీనివాస్ కే బీసీ జేఏసీ మద్దతు
» బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి
» బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
మన ఓట్లు మనం వేసుకున్నప్పుడే.. బీసీల రాజ్యాధికారం సాధిస్తామని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం ముల్కనూర్ గ్రామ సెంటర్ లో బహుజన ముఖ్య నాయకుల సమావేశం బిసి జేఏసీ ముల్కనూర్ మండల అధ్యక్షులు మండల సురేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బిసి జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి, బీసీల ఓట్లను దండుకొని, అధికారంలోకి వచ్చాక బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగానైన 42 శాతం రిజర్వేషన్లను కల్పించ కపోవడం, బీసీ అభ్యర్థులు పోటీచేసిన చోట రెడ్డి అభ్యర్థులను నిలబెట్టి, రెడ్ల రాజ్యం కోసం ఆరాట పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలంటే 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, సమాజమంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ముల్కనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీసీల ముద్దుబిడ్డ దార్న శ్రీనివాస్ కు బహుజన సమాజమంతా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులను గెలిపించు కోవడం ద్వారా మన ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రిజర్వేషన్లను కల్పించకుండా అడ్డుకుంటున్న బిజెపి పార్టీలను బహుజన సమాజమంతా ఏకమై బుద్ధి చెప్పాలన్నారు. బీసీ రిజర్వేషన్లను కల్పించకపోవడంతో మనస్థాపం చెందిన సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదానం చేశాడని, బీసీ ముద్దుబిడ్డ అయినటువంటి దార్న శ్రీనివాస్ ను గెలిపించుకొని ఆయన ఆత్మకు శాంతి చేకూరేలా కృషి చేయాలన్నారు. ఇక్కడ పోటీ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య కాదు అని, రెడ్డి బహుజనుల మధ్యనే అని అన్నారు. బిసి విద్యావంతులు వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఏ పార్టీ నుండైన నిలబడిన బహుజన సోదరులను రాష్ట్రవ్యాప్తంగా గెలిపించుకొని బహుజన సమాజం సత్తా చాటాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి విద్యావంతులు వేదిక హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా. చందా మల్లయ్య,మాజీ జడ్పీటీసీ వంగ రవీందర్ గౌడ్, బిసి జేఏసీ జిల్లా నాయకులు కాసగాని అశోక్ గౌడ్, ఛాతిళ్ళ కమలాకర్ , సంగ సంపత్ యాదవ్, మండల సురేందర్ , అప్పని పద్మ, నవాబ్ పాషా, శనిగరపు సదానందం, ధర్నా మోహన్దాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను మించిన దైవం లేదు




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
అమ్మను మించిన దైవం లేదని ప్రముఖ న్యాయవాది బర్మ ఇందిర అన్నారు. కాసుల అనసూయ వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 'రోల్ ఆఫ్ మదర్ ఇన్ వన్స్ లైఫ్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలకట్టలేని ప్రేమకు నిలువెత్తు రూపం అమ్మ అని అన్నారు. భారతీయ సంస్కృతిలో అమ్మకు ఉన్నతమైన స్థానం కల్పించబడిందని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయలంలో తల్లికి అంటూ ప్రత్యేక రోజు లేదని అనునిత్యం మాతృమూర్తి పూజనీయులుగా భావించాలనే సంస్కారం మనదని అన్నారు. అమ్మ లేనిదే సృష్టిలేదని అన్నారు. ఈ సందర్భంగా భవాని, లక్ష్మాంజలి, హేమలత, పద్మప్రియ, విజయభారతి, రమా, ఆకుల రాణి తదితర మాతృమూర్తులను సత్కరించి అభినందించారు. పిల్లలు తల్లుల ప్రాముఖ్యతను, గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రథమ అనన్య, విశాంత్, ద్వితీయ వరుణ్, వర్ణిక, తృతీయ శృతిక, తన్వీలు గెలుపొందారు. కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ కుమార్ జా, అడ్వొకెట్ కొమ్మిరెడ్డి కరమ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సూర్యప్రకాష్ ట్రస్ట్ చైర్మన్ కాసుల మల్లికార్జున్, సీనియర్ ట్రస్టీ నర్రా దేవేందర్, సీనియర్ అడ్వొకేట్ కాసుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 250 గజాల ఇంటి స్థలాన్ని మలిదశ విద్యార్థి ఉద్యమకారులకు కేటాయించాలి

» తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 7**
తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేసినప్పటికి, యూనివర్సిటీల ను వేదికగా చేసుకొని, అనేక పోరాటాలు చేస్తూ, అవసరం ఐన చోట విద్యార్థి ఉద్యమకారుల చెమటను, రక్తపుబోట్లను దారబోస్తూ, ఇంకా అవసరం అనుకున్న చోట కేసులపాలై జీవితాలను అంధకారంలో నెట్టివేయాబడ్డ విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని 250 గజాల ఇంటి స్థలాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కేటాయించాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం డిమాండ్ చేసారు. ఆదివారం జాగృతి నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ఆ భూమిలోకి వెళ్లి మాట్లాడటం జరిగింది.
పలివెల్పుల గ్రామ శివారులో బర్రెంకలకుంటకు సంబందించిన ప్రభుత్వ భూమి 16 ఎకరాలు ఈ భూమి కొంతమేరకు కబ్జాకు గురి అయింది. కబ్జా దారుల నుండి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని విద్యార్థి ఉద్యమకారులకు ఇవ్వాలి..
అదేవిదంగా కోమటిపెల్లి రైల్వే గెట్ దాటినా తర్వాత దేవన్న పేట్ గ్రామ శివారులో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమి బడ వ్యక్తుల చేతిలో కబ్జాకు గురి అయిన భూమిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భూమి విద్యార్థి ఉద్యమకారులకు కేటాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలబెట్టుకోవాలి...
లేని పక్షంలో కల్వకుంట్ల కవితక్క చెప్పినట్టు డిసెంబర్ 9 వరకు ప్రకటన రాకపోతే భూ పోరాటాలు చేసి జాగృతి జెండాలను పాతి, జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలను పంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు మెరుగు రాధకృష్ణ, దయ్యాల నాగరాజు, మౌనిక, హన్మంతచారి,రత్నాకర్, పవన్, పున్నం తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల

**అమరావతి,డిసెంబం6 తెలుగు వెలుగు**
మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

తెలుగు-వెలుగు

సోమవారం డిసెంబర్ 8 2025

# ఆ సంస్కృతి సృష్టించిందే ఈటల

» మంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఏం చేసావ్...?
» గుడులు బడులు, రోడ్లు, దవాఖానాలు తెచ్చింది నీవు కాదు.. కేసీఆరే !
» హుజురాబాద్ లో ఉనికికోసమే.. ఈటల ఆరాటం !!
» ఎంపీ ఈటల రాజేందర్ పై కౌశిక్ రెడ్డి ధ్వజం
» కమలాపూర్ మండలంలో బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలంటూ.. ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్, డిసెంబర్ 7 :**
మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సర్పంచ్ ఎన్నికల ముసుగులో మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, మేక వన్నె పులి ఈటల అని, ఆయన కొత్త డ్రామాకు తెరలేపారని కానీ ఆయనకు హుజురాబాద్ రాజకీయ చిత్రపటంపై భవిష్యత్తు లేదని, అయన ఇక్కడ ఉనికికోసం పాకులాడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. కమలాపూర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్బంగా మర్రిపెల్లి,వంగపల్లి,లక్ష్మీపూర్,కన్నూర్ గ్రామాల్లో అయన బి ఆర్ ఎస్ బలపరుస్తున్న అభ్యర్థుల తరపున ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి కి ఆయా గ్రామాల్లో జనం బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లతోనృత్యాలతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ బి ఆర్ ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని అయన విజ్ఞప్తి చేసారు. బి ఆర్ ఎస్ బలపరుస్తున్న వారిని గెలిపిస్తే.. నిధుల కోసం కొట్లాడతారని, ప్రభుత్వాన్ని అభివృద్ధిపై ప్రశ్నిస్తారని అన్నారు. బి ఆర్ ఎస్ ను తనను విమర్శిస్తే.. మూడో స్థానం నుండి రెండో స్థానానికైనా వస్తానేమోననే ఆశ ఈటలకు ఉందని ఎద్దేవా చేసారు. నాటి ఉప ఎన్నికల్లో.. "బిడ్డా..నన్ను.. సంపుకుంటారో.. సాదుకుంటారో.." అంటూ... మొసలి కన్నీరు కార్చింది ఈటల కాదా? అని అయన ప్రశ్నించారు. తన సానుభూతి డైలాగులతో జనాన్ని ఆనాడు వంచించింది వాస్తవం కాదా?.. మంగళసూత్రాన్ని చూపిస్తూ.. నా భర్తను కాపాడండి అంటూ.. ఎన్నికల్లో ఈటల రాజేందర్ సతీమణి తిరగలేదా? ఇది అయన నేర్పిన విద్యేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల చేసిందేమి లేదని, గుడులు, బడులు, రోడ్లు, దవాఖానాలు, కమ్యూనిటీ హాళ్లు అన్ని చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు తాను చేసానని ఈటల చెప్పుకోవడం అయన దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనం అని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో బి జె పి అభ్యర్థిగా గెలిచిన తర్వాత ఒక్క రూపాయి అయినా తెచ్చావా? నిన్ను తిరస్కరిస్తేనే కదా.. మల్కాజిగిరికి వెళ్ళావు .. మల్కాజిగిరిలో నీకు ఏమి లేదు అన్నది బోధపడిందా? మళ్ళీ హుజురాబాద్ వైపు చూస్తున్నావు.. నీకు ఇక్కడకూడా ఏమి లేదు.. నిన్ను జనం ఏనాడో మరచిపోయారు అని అయన విమర్శించారు. బిసి ముసుగులో ఉన్న దొరవు.. వేలకోట్ల ఆస్తులు అక్రమంగా సంపాదించుకున్న నీవు.. కేవలం ఆస్తులు కాపాడుకునేందుకు బీజేపీ లోకి వెళ్లిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఎర్ర చీమకు కూడా అన్యాయం చేయలేదని ప్రచారం చేస్తున్న ఈటల ఎంతో మంది అమాయకులు, దళిత, బిసి బిడ్డలపై అక్రమ కేసులు పెట్టించి పోలీసులతో చిత్రహింసలు పెట్టించారని ఈ విషయం కమలాపూర్ ప్రజలకు బాగా తెలుసునని, ఇకనైనా అయన నటించడం మానుకోవాలని హితవు పలికారు. దళితుల భూములు, అసైన్డ్ భూములు కబ్జా చేసిన ఈటల దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడుతున్నారని, అయన మాటలు ఎవరు నమ్మే స్థితిలోలేరని అన్నారు. పదేపదే కేంద్రం నుండి డబ్బులు గ్రామాలకు వస్తున్నాయని ప్రచారం చేసే ఈటల.. దమ్ముంటే.. అసలు రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో వెళు_న్నది ఎంత? మళ్ళీ కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్నది ఎంత? అనేది చెప్పాలని సవాల్ చేసారు. ఢిల్లీకి రాజునని అతిగా ఊహించుకుంటున్న ఈటల, కమలాపూర్ బిడ్డగా చెప్పుకుంటూ.. సొంత గ్రామానికి చేసిందేమి లేదని అన్నారు. దురదృష్టవశాత్తూ.. ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలకు నమ్మి ప్రజలు మోసపోయారని, ఆరోగ్యారెంటీలు అమలు కాలేదని, పింఛన్లు 4 వేలు ఇవ్వలేదని, తులం బంగారం ఇవ్వలేదని రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని కౌశిక్ రెడ్డి అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ వస్తుందని, వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేయడం ఖాయమని అయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ







» భక్తులతో కిక్కిరిసిన బద్ది పోచమ్మ ఆలయం
» ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం బాలాలయంగా రూపుదిద్దుకున్న భీమేశ్వరాలయంతో పాటు బద్ది పోచమ్మ ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఒక్కసారిగా భక్తులు పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. భక్తుల రాకతో కల్యాణకట్ట, ధర్మ దర్శనం, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం క్యూలైన్లు, లడ్డు విక్రయ కేంద్రాలు పార్కింగ్ స్థలాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు మొదటగా కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికై గంటల కొద్ది క్యూలైన్లో నిల్చుని, స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు కుటుంబ సమేతంగా చెల్లించి, స్వామి వారితో పాటు పరివార దేవతలను దర్శించుకున్నారు. గండా దీపంలో నూనె పోసి గండాలు తొలగాలని వేడుకున్నారు. భీమేశ్వరాలయంలో పూజలు నిర్వహించిన భక్తులు అనంతరం బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయం భక్తజన సంద్రంగా మారింది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధ్రుఢత్వం

» ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధ్రుఢత్వం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో మొదటి రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ చాంపియన్షిప్ పోటీలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు.మన ప్రాంతం అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. కరాటే కుంపు పోటీల్లో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. జీవితంలో వచ్చే ఆటుపోట్లను ఎదిరించే విధంగా శక్తి సామర్థ్యాన్ని పెంపొందించేలా దోహదపడతాయని అన్నారు.అలాగే మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సాగరం వెంకటస్వామి పుల్కం రాజు తదితరులున్నారు.

# శేరీల గ్రామ గ్రామ పంచాయతీ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్అభ్యర్థిగా చల్ల పద్మ మహేష్ యాదవ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 7**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల గ్రామ పంచాయితీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా చల్ల పద్మ మహేష్ యాదవు ను ఎన్నుకోవడం జరిగిందని సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన చల్ల పద్మ మహేష్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు నుండి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు ర్యాలీలలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తాను ఉద్యమాలలో పాల్గొన్నామని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటినుండి పార్టీ వీడకుండా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని ఒక ఉద్యమ కారకునుగా తనను గుర్తించి నూతనంగా ఏర్పాటు అయినటువంటి శేరీల గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నియమించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు నూతనంగా ఏర్పాటు అయినా శేరీల గ్రామానికి తన వంతు గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తానని గ్రామం గతంలో వెల్దుర్తి గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ గా ఉన్నప్పుడు శేరీలగ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేకపోయిందని నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు తోనైనా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే తాను సర్పంచ్ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని గ్రామంలో రహదారులను మురికి కాలువలను గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న సరియైన సమయంలో స్పందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని పత్రిక ముఖంగా గ్రామ ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని శేరీల గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడమే తన ప్రథమ కర్తవ్యం అని శేరీల గ్రామ ఓటర్లు వారికి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగానే కృషి చేస్తానని వారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత మూడవ సారీ అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పరిపాలనలో రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ పాలన లేకపోవడంతో కూడా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయని రెండు సంవత్సరాల అనంతరం సర్పంచ్ స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించడం తో శేరీల గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు

# ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



» అధికారులకు పలు సూచనలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కోడె క్యూలైన్లు, రోడ్డు, క్యూలైన్ ఫ్లైఓవర్, ఉచిత దర్శనం క్యూలైన్,300 రూ,, ప్రత్యేక దర్శనం క్యూ లైన్, వీఐపీ రోడ్డు, పార్వతీపురం ధర్మశాల రోడ్డు, లడ్డు కౌంటర్, అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న షాపులు పలు ప్రదేశాలను పరిశీలించారు.

# రాకేష్ దత్తాను పరామర్శించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్





**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 7**
10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం పాదయాత్ర చేసి అనారోగ్యం పాలైన విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ను పరామర్శించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజు ..... చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని విద్యార్థులకు తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని,ఫీజు రీయింబర్స్మెంట్ కోసం పాదయాత్ర చేసినటువంటి రాకేష్ దత్త అనారోగ్యం పాలవడం చాలా బాధాకర విషయం,అతని ఉద్యమం ఆగదు,దానికి మా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మద్దతు ఎప్పుడూ ఉంటదని త్వరలో సెక్రటేరియట్ ముట్టడికి మేము సిద్ధంగా ఉన్నామని మా మద్దతు ఎప్పుడూ ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథన్ కట్టెకోల, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్ , రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కుమార్,ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె ,ముదిగొండ పవన్ ,శంకర్ పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలం గూనిపర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్.

**తెలుగు వెలుగు ప్రతినిధి కమలాపూర్ డిసెంబర్ 7**

**గ్రామంలో ర్యాలీ నిర్వహించి.. సర్పంచ్ అభ్యర్థి బుర్ర రాధికా కరుణాకర్ ర్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని. వార్డు మెంబర్లు అందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.**

**ఈటల రాజేందర్ మాట్లాడుతూ :**

గ్రామంలో ఏ చిన్న పని పడినా మొట్టమొదట స్పందించేవాడు వార్డు మెంబర్స్ ఆ తర్వాత స్పందించేది సర్పంచ్.

సర్పంచ్, వార్డు మెంబర్ నుండి పెద్ద పెద్ద పనులు ఆశించరు.

మోరి సఫ్ చేయించుడు, రోడ్డు వేయించుడు, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ లో ఏదైనా పని ఉంటే చేయించి పెడతారు.

కొంతమంది అమలు కాని హామీలు ఇస్తుంటారు... వాటిని నమ్మకండి.

అనేక మంది సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పురుగుమందు డబ్బాలు పట్టుకొని కలెక్టరేట్ ముందు చచ్చిపోతాం మాకు





రావాల్సిన డబ్బులు ఇవ్వండి అని వేడుకుంటున్నారు.

రెండేళ్లు గడిచిన ఒక్క రూపాయి కూడా రాలేదు. కొంతమంది చనిపోయారు ఇంకొంతమంది హైదరాబాద్ పోయి కూలి పని చేసుకుంటున్నారు.

సర్పంచ్ అభ్యర్థులకు నేను ఒకటే చెబుతున్నాను. నోట్లో నాలుక లెక్క ఉండండి, పిలిస్తే పలికే సర్పంచ్ గా ఉండండి, ఇంటికి వస్తే కూర్చోబెట్టి చాయ్ పోసి నీ పని ఏంటో అడగండి తప్ప ఎక్కువ తక్కువ హామీలు ఇచ్చి అప్పుల పాలు కావద్దని చెప్తున్నాను.

దసరాకు ముందు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చాయని మాట్లాడినప్పుడు.. నేను ఒక స్టేట్మెంట్ ఇచ్చాను ఈ 42 శాతం వచ్చేది లేదు... ఎన్నికలు జరిగేది లేదు. అనవసరంగా మీరు అప్పుల పాలు కాకండి అని చెప్తే ఈ రాష్ట్రంలో ఒక లక్షా 12 వేల వార్డు, 12,700 పై చిలుకు సర్పంచ్లు ఉంటాయి వారంతా మీ పుణ్యమా అని చెప్పి మేము బతికిపోయాం... డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికలు కాకపోతే మా బతుకు ఏమైపోయేదో అని పోస్టు పెట్టారు.

చాలామంది మహిళలు రిజర్వేషన్లు వస్తే పోటీ చేయడం లేదు. ఎక్కడ నా ఇల్లు కుదవ పెడతాడో, ఎక్కడ నా పుస్తెలతాడు అమ్ముతాడో, ఎక్కడ భూమి అమ్ముకోవాల్సి వస్తుందేమో... మా కుటుంబం రోడ్డు మీద పడుతుందని చాలామంది భయపడుతున్నారు అలాంటి పరిస్థితులలో ఇవాళ ఎన్నికలు జరుగుతున్నాయి.

ఆనాడు కుటుంబమంతా వచ్చి కొంగు పట్టి మేము చచ్చిపోతామంటే మహిళలంతా ఓట్లు వేశారు... ఒక్కనాడన్న మీకు కనిపించాడా.

దిక్కు లేకుండా అయిపోయారు.

ఈటల రాజేందర్ హుజురాబాద్ కు ఏం చేశాడు అని మాట్లాడుతున్నారు. 90 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్న డబల్ రోడ్లు, చెక్ డ్యామ్ లు, మోరీలు, సిమెంట్ రోడ్లు, హాస్పటల్ లు కనిపిస్త లేవా. నేను అడుగుతున్న నువ్వు రెండేళ్లలో తట్టెడు మట్టి అయినా తీసావా. ఈ రెండేళ్లు ఏం చేయలేదు? మరో మూడేళ్లు కూడా గోర్లు గిల్లుకుంటూ మొఖం చాటేయాలి తప్ప వాళ్ళు చేసేది ఏం లేదు.

రేషన్ కార్డు ద్వారా వచ్చే బియ్యంలో ఐదు కిలోలు బియ్యం మోడీ ఇస్తే ఒక కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.

ఉపాధి హామీ డబ్బులు కేంద్రం నుంచి వస్తాయి. ఉపాధి హామీ డబ్బులు ద్వారానే సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పెరిగే చెట్టు, తడి చెత్త పొడి చెత్త షెడ్లు, సఫాయి కార్మికులకు ఇచ్చే జీతభత్యాలు ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే డబ్బులు మాత్రమే.

సర్పంచ్లను గెలిపించి ఇవ్వండి మీ మంచి చెడులు చూసే బాధ్యత నాదే.

మీకు ఆపద వస్తే కో అంటే కో అనే బిడ్డ ఈటల రాజేందర్ గుర్తుపెట్టుకోండి. మీరు పెంచిన బిడ్డను నేను. మీరు పరిచయం చేస్తేనే ఇక్కడ దాకా వచ్చాను. ఈ పరిచయంతోనే మల్కాజ్గిరిలో 4 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచాను.

ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే. ఇది నా కన్న గడ్డ. ఒకటి జన్మభూమి ఇంకొకటి కర్మభూమి.

సర్పంచ్ అభ్యర్థి బుర్ర రాధికా కరుణాకర్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని. వార్డు మెంబర్లు అందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో

### దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం .



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 7**

జగిత్యాల విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది .ఈ సమావేశంలో రాష్ట్ర గోరక్ష సంపర్క ప్రముఖ ఊట్కూరి రాధాకృష్ణ మాట్లాడుతూ గోవులను జాతీయ ప్రాణిగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ లను తక్షణమే మూసివేయాలని, మన రాష్ట్రంలో జిల్లా స్థాయి దేవాదాయ శాఖ పరిధిలో గోశాలలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 1977 గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సమావేశంలో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర సామాజిక సమరసత ప్రముక్ ఎదురు గట్ల పరంధాం, తదితరులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక .



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 7**

కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలగందుల, బద్దిపల్లి, కమాన్ పూర్ గ్రామల నాయి బ్రాహ్మణ శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గఎన్నికలు ఆదివారం రోజున జరిగాయి.ఇట్టి ఎన్నికల్లోగౌరవ అధ్యక్షులుగా గడ్డం ధనస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘ అధ్యక్షులుగా బోనకుర్తి నాగరాజు , ఉపాధ్యక్షులు అవుదుర్తి రమేష్.,జనరల్ సెక్రెటరీ సారంపల్లి శ్రీకాంత్.,గౌరవ సలహాదారులు గడ్డం రామచందర్.

కార్యవర్గ సభ్యులు గాలి పెల్లి శివకుమార్.,బోనకుర్తి ఆంజనేయులు.,సింగిరాల రాజేంద్రప్రసాద్.,బోనకుర్తి బలరాం.

బోనకుర్తి అనిల్.,సంఘ సభ్యులు –

గడ్డం శ్రీహరి.,గడ్డం సిద్ధి రామేశ్వర్ .

గడ్డం రాంప్రసాద్.,బోనకుర్తి శివ.

బోనకుర్తి మహేష్ ,బోనకుర్తి బాబు. గడ్డం సాయి మణికాంత్. గడ్డం సృజన్. గడ్డం సాహిత్. గాలి పెల్లి గణేష్. గడ్డం సాయికృష్ణ. అవదుర్తి వివేక్. సింగిరాల వేణు లు ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 7:**




పలిమెల మండలం లెంకల గడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, షేక్ బషీర్ బీఆర్ఎస్ పార్టీలో చేరిక మంథని పట్టణంలోని రాజగృహాలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**– అధ్యక్షుడిగా మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్**





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 07:**

దశాబ్దల చరిత్ర గలిగిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆదివారం రోజున స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు అంతా కూడా మూకుమ్మడిగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాం కుమార్, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సుధాకర్ రావు, తగరపు శంకర్, జీవన్ బాబు, కేసు వాసు, సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా బిక్షపతి, కుమారస్వామి, మామిడి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దయానంద్ గాంధీ, భాస్కర్ రాంశంకర్, సదానందం, పి.కిశోర్, శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, కొండార్ రెడ్డి, జి.రవీందర్, శ్రీధర్, కె.మనోహర్ రెడ్డి, దినేష్, తిరుపతి, బొల్లం మధుబాబు, మూల శంకర్ , వరుణ్, రంగు శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య పాలకుర్తి విజయ్ కుమార్ మ్యాజిక్ రాజా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్, సీనియర్ పాత్రికేయులు మాదాసు రామ్మూర్తి, వంశి, కోల లక్ష్మణ్, మారుతి, జక్కం సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి..

పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టుగా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన మాధవరావు తెలిపారు. కార్యవర్గం ఎన్నిక తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఔనత్యాన్ని మరింత పెంపొందించేందుకు పాటుపడతానని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్నికైన గడ్డం శ్యాం కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందు ఉంటామన్నారు. పాత్రికేయుల సంక్షేమమే మా ప్రధాన ఏజెండా అని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టులు అందరూ కూడా సొంత ఇండ్ల స్థలాల ఇప్పించే విషయంలో పూర్తిస్థాయి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

## ఆశీర్వదించండి.. గెలిపించండి...సేవకుడిలా పని చేస్తా

**– దాదాయిపల్లి గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లంపల్లి రాజుగౌడ్**





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామానికి సేవకుడిలా పని చేస్తానని అందోలు నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్ మండలం దాదాయిపల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎల్లంపల్లి రాజుగౌడ్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయన గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గతంలో వైస్ ఎంపీపీగా ఉండి తాము గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు గుర్తు చేశారు. అలాగే రాజనర్సింహ ట్రస్టు ద్వారా మంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిషమ్మతో గ్రామంలోని కొందరి నీరుపేదలకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేసినట్లు చెప్పారు. ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉన్న తనను దీవించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, అలాగే ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ కర సేవకులు బండి సంజయ్, గుజ్జ శ్రీనివాస్ లను సన్మానించిన గుగ్గిల్లపు రమేష్.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 7**



శౌర్య దినోత్సవం సందర్భంగా నాటి కరీంనగర్ కర సేవకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లను కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవ సన్మాన గ్రహీతలు నాటి రోజులను గుర్తు చేసుకుని మాట్లాడారు. 06/12/1992న చోటుచేసుకున్న చారిత్రాత్మక ఉద్యమ సంఘటనలో కరీంనగర్‌కు చెందిన నాయకులు కొంతమంది కరసేవకులు ఉద్రిక్త పరిస్థితుల మధ్య భద్రతా వలయాలను దాటి బాబరి నిర్మాణం వద్దకు చేరిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఆ కాలంలో జరిగిన ఘటనలు దేశ రాజకీయ–సామాజిక పరిణామాలపై మహత్తర ప్రభావం చూపాయని , , అప్పటి ఉద్యమంలో పాలుపంచుకున్న వేలాది కరసేవకుల పాత్ర త్యాగాలు మరువలేనిమన్నారు.ఎంతోమంది త్యాగమే ఈరోజు అయోధ్యలో నిలిచిన భవ్య శ్రీ రామ ఆలయ నిర్మాణానికి పునాది అయిందన్నారు.



## జోగిపేటలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**తెలుగు వెలుగు, అందోల్**

ఆందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరి శివశేఖర్ కుమారులు శివ అరుణ్, శివ కిరణ్ కన్నె స్వాముల అయ్యప్ప స్వామి పడిపూజను శుభకార్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు డి.బి. నాగభూషణం, జొన్నడ మల్లేశం, దుద్యాల శ్రీనివాస్, చాపల వెంకటేశం, రంగంపేట కుమార్, డాకూరి శివశంకర్, పిరగారి భీమేశ్, డాకూరి శ్రీనివాస్, డాకూరి అశోక్, నార్సింగ్ సాయిబాబాతో పాటు పలువురు ప్రముకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీవెనలు పొందారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# దౌల్తాబాద్ సర్పంచి అభ్యర్థిని అమ్రాది వీణ జగదీష్ ప్రచారం..

తెలుగు వెలుగు హత్నూర :



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ సర్పంచి అభ్యర్థి అమ్రాది వీణ జగదీష్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఒక్క సారి అవకాశం ఇచ్చి చూడండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక్క సారి అవకాశం ఇచ్చి సర్పంచిగా తనను గెలిపిస్తే దౌల్తాబాద్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్నారు సర్పంచి గా గెలిపిస్తే గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో అమ్రాది జగదీష్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రచారం..

తెలుగు వెలుగు /హత్నూర :



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని దౌల్తాబాద్ గ్రామంలో ఆదివారం బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి వావిలాల సంగీత నర్సింలు కు మద్దతుగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.వావిలాల నర్సింలు గత ఐదు సంవత్సరాల కాలో హత్నూర మండల పరిషత్ అధ్యక్షునిగా మండల ప్రజలకు మంచి సేవలందించారన్నారు.కావున ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రజలు ఆలోచించి మంచి అభ్యర్థిని చూసి ఓటు వేయాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల పల్లి కిషోర్, ఇబ్రాహీం, వీరేందర్, సాజిద్,సాయిలు,మల్లేశం,కృష్ణ, అజ్మత్ అలీ, తదితరులు పాల్గొన్నారు

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాల పంపిణి

- రామకోటి రామరాజు సేవలు అమోఘం అని సన్మానించిన
- దుబ్బాక బాలాజీ దేవాలయ కమిటీ



దుబ్బాక డిసెంబర్ 7 తెలుగు వెలుగు :
భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యానానికి 2 సార్లు గోటి తలంబ్రాలు అందించిన ఘనత దుబ్బాక భక్తుల ఘనత అని రామకోటి సంస్థ కొనియాడి వారికీ తిరిగి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకాలు, ముత్యాల తలంబ్రాలు ఆదివారం నాడు బాలాజీ దేవాలయంలో అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు లోక కల్యాణర్థం శ్రీరామరక్ష స్తోత్రం పారాయణం చేయాలన్నారు. శాశ్వతమైన రామనామం ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజును దేవాలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోగం అన్నారు. మా చేతులతో గోటి తలంబ్రాలు భద్రాచలం అందించి తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అభినందనీయం అన్నారు. ఏమి ఆశించకుండా భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి చేస్తున్న సేవలు అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా చార్యులు, చింత నాగేందర్, ఇంగు శివకుమార్ ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధుమేహుల్లో కాళ్ల సంరక్షణపై అవగాహనకు వాకథాన్






- 15-25% మందికి కాళ్లలో పుళ్లు ఏర్పడే ప్రమాదం
- వారిలో చాలామంది కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి
- అక్కడివరకు తెచ్చుకోకూడదంటే జాగ్రత్తపడాలి
- వాకథాన్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు

శేరిలింగంపల్లి ,డిసెంబర్ 07: తెలుగు వెలుగు

మన దేశం మధుమేహ రాజధానిగా మారిపోయింది. 2022 నాటి లెక్కల ప్రకారం ప్రపంచంలో మధుమేహ బాధితులు అత్యంత ఎక్కువగా ఉన్నది భారతదేశంలోనే. అయితే, మధుమేహ బాధితులు అన్నింటికంటే ఎక్కువగా దృష్టిపెట్టాల్సింది వాళ్ల కాళ్లమీదేనని పలువురు ప్రముఖులు తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు నగరంలో ఆదివారం నిర్వహించిన వాకథాన్‌ను మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రమేష్ గోరంట్ల, టాలీవుడ్ నటుడు సుశాంత్, కిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు ప్రారంభించారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, "మధుమేహం అనేది చాలా సాధారణంగా మొదలయ్యే సమస్య. అసలు చాలామందికి అది ఉందన్న విషయమే మొదట్లో తెలియదు. దాన్ని గుర్తించేసరికే చాలా ఆలస్యం అవుతుంది. పైగా మధుమేహం ఉన్నవాళ్లు తమ కళ్లు, కాళ్లు, ఇతర అవయవాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కంటిచూపు తగ్గుతున్నా, కాళ్ల మీద పుళ్లు కనిపించినా, ఏమైనా దెబ్బలు తగిలినా వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలి. వాటిలో నిర్లక్ష్యం చేయడం వల్ల చాలామందికి కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతిరోజూ తగినంత నడక, యోగా, లేదా మరేదైనా భౌతిక కార్యకలాపాలతో చురుకైన జీవనశైలి గడపాలి. స్మార్ట్ ఫోన్లు, ఇతర గాడ్జెట్ల మీద ఎక్కువగా ఆధారపడితే శారీరక కార్యకలాపాలు తగ్గిపోయి ఇలాంటి సమస్యలన్నీ వస్తాయి" అని తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రమేష్ గోరంట్ల మాట్లాడుతూ, "ఇంతకుముందు మధుమేహం అంటే 50. 60 ఏళ్లు దాటినవాళ్లకే ఉండేది. కానీ ఇప్పుడు బాగా చిన్నవయసు వాళ్లలో కూడా ఇది ఉంటోంది. పిల్లలు, యువత మామూలుగా ఆటలు ఆడుకుంటూ ఉంటారు. ఆటల్లో దెబ్బలు తగలడం సర్వసాధారణం. అయితే, అలాంటప్పుడు మధుమేహం ఉన్నవాళ్లయితే వాళ్లకు గాయాలు అంత త్వరగా నయం కావు. ఇప్పుడు ఇక్కడున్న వైద్యులు, ఇతర ప్రముఖులు చెప్పేదాన్ని బట్టి చూస్తుంటే ఇలాంటి గాయాల వల్ల కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అలా జరగకుండా ఉండాలంటే మధుమేహం ఉన్నవాళ్లు కాళ్ల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎప్పటికప్పుడు మధుమేహం స్థాయి పరీక్షించుకోవడంతో పాటు కీలక అవయవాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు. టాలీవుడ్ నటుడు సుశాంత్ మాట్లాడుతూ, "ఇన్నాళ్లూ కళ్లకు, ఎముకలకు, పొట్టలోని భాగాలకు.. ఇలా రకరకాల వైద్యులు ఉంటారని తెలుసు గానీ, ప్రత్యేకంగా పాదాల కోసం కూడా ఒక ప్రత్యేక వైద్యవిభాగం ఉందన్న విషయం నాలాంటి చాలామందికి తెలియదు. ఇటీవలి కాలంలో చాలామందికి మధుమేహం ఉంటోంది. అందువల్ల ప్రతి ఒక్కళ్లు కాళ్ల విషయాన్ని సరిగ్గా పట్టించుకోవాలి. ఏమాత్రం తేడా అనిపించినా వెంటనే ఇలాంటి ఫుట్ క్లినిక్‌లకు వచ్చి పరీక్ష చేయించుకోవాలి" అన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ, ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ, "మధుమేహుల్లో 15-25% మందికి తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు కాళ్ల మీద పుళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. అయితే, మధుమేహ బాధితులకు నరాలు పాడవ్వడం వల్ల ఇలాంటి సాధారణ పుండ్ల వల్ల వాళ్లకు నొప్పి అంతగా తెలియదు. అందువల్ల వాటిని నిర్లక్ష్యం చేస్తారు. కానీ, మధుమేహం వల్ల కాళ్లు తొలగించాల్సిన పరిస్థితుల్లో 85% కేవలం ఇలాంటి పుండ్లకు చికిత్స చేయకపోవడం వల్లే వస్తాయి. సరైన సమయానికి పుండ్లకు చికిత్స చేయించకపోతే పరిస్థితి చాలా విషమంగా మారుతుంది. అందువల్ల మధుమేహం ఉన్నవారంతా ఎప్పటికప్పుడు తమ కాళ్ల విషయాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి" అని చెప్పారు. వాకథాన్ గురించి, ఈ సమస్య గురించి ద ఫుట్ డాక్టర్ ఆస్పత్రి డైరెక్టర్, సీఈఓ, కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్, పోడియాట్రీ సర్జన్ డాక్టర్ నరేంద్రనాథ్ మేడా మాట్లాడుతూ, "చిన్న చిన్న గాయాలు కూడా అత్యంత ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉంటుంది. కానీ చాలామంది మధుమేహ బాధితులకు న్యూరోపతి కారణంగా అసలు గాయాల వల్ల నొప్పి తెలియదు. అదే ఎప్పటికప్పుడు సమగ్ర మధుమేహ పరీక్షలు చేయించుకుంటూ కాళ్లను కూడా చూపించుకుని.. సరైన సమయానికి గాయాలకు చికిత్స తీసుకుంటే అసలు కాళ్లు తొలగించుకునే వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఈ విషయంలో అవగాహన కల్పించడానికే ఈరోజు ఈ వాకథాన్ నిర్వహిస్తున్నాం. ప్రాణాలు కాపాడడం, కాళ్లను కూడా కాపాడుకునే విషయంలో సమాజంలో అవగాహన చాలా పెరగాలి. ఇలా మనమంతా కలిసి అడుగులు వేస్తుంటే అందరిలోనూ అవగాహన వస్తుంది. అప్పుడే సరైన సమయానికి చికిత్సలు తీసుకుని వాళ్ల కుటుంబాల్లో మధుమేహ బాధితుల పాదాల గురించి జాగ్రత్తలు తీసుకుంటారు. మధుమేహ బాధితులు, వాళ్ల కుటుంబసభ్యులు, పాఠశాలలు, సంస్థలు, ఆరోగ్యంపై అవగాహన ఉన్న పౌరులంతా ఇందులో పాల్గొనడం వల్ల సమాజం మొత్తం ఈ విషయంలో అప్రమత్తం అయ్యేందుకు అవకాశం వచ్చింది" అన్నారు. ఈ సందర్భంగా ద ఫుట్ డాక్టర్ ఆస్పత్రిలో డాక్టర్ వూండ్ అనే యాప్‌ను ఆవిష్కరించారు. సురక్షితమైన, పరిశుభ్రమైన డ్రసింగ్‌తో ఇంట్లోనే గాయాలను నయం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. నిపుణులైన వైద్యులు దూరంగా ఉండే గాయాలను గమనించి, ఎక్కువగా ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చేసి అటు ఆర్థికభారం, ఇటు సమయం కూడా ఆదా చేస్తుంది. దీంతోపాటు.. ప్రతి ఒక్కరికీ వాళ్ల పాదాల తీరు, సైజులకు అనుగుణంగా పాదరక్షలు తయారుచేసే ప్రత్యేకమైన మిషన్ ఒకదాన్ని ద ఫుట్ డాక్టర్ ఆస్పత్రిలో ఏర్పాటుచేశారు. దీనివల్ల రోగులు తమ కాళ్ల సమస్యలను త్వరగా గుర్తించడంతో పాటు నూరుశాతం కస్టమైజ్డ్ పాదరక్షలను పొందే అవకాశం ఉంటుంది. దానివల్ల వాళ్ల పాదాలకు సంపూర్ణ రక్షణ, సౌకర్యం లభించి కాళ్లు, పాదాలకు గాయాలు కాకుండా ఉంటాయి.

# గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి!





- కాంగ్రెస్‌తోనే గ్రామాలకు అసలైన అభివృద్ధి
- గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ప్రచారం హోరు
- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

దంతాలపల్లి, డిసెంబర్ 7 ( తెలుగు వెలుగు ):
?ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఉద్ఘాటించారు. దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.?ఆదివారం దంతాలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ప్రజా పాలన' లక్ష్యం ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధితో అభివృద్ధి చేయడమేనని స్పష్టం చేశారు. ?"కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తేనే, మీ గ్రామాలకు ప్రభుత్వ సహకారం అంది, అభివృద్ధి పరుగులు తీస్తుంది. గ్రామాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో మేము పనిచేస్తున్నాము. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి, అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను," అని డాక్టర్ రామచంద్రనాయక్ ప్రజలను కోరారు.?ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతుబట్టు నాయక్, పిఏసిఎస్ ఛైర్మన్ సంపేట రాము గౌడ్, కసిరెడ్డి నవీన్ రెడ్డి, పొన్నాటి బాలాజీ, తండా రాములు, అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి, మల్లం శ్రీను, నరసింహారెడ్డి, యాకయ్య, సురేష్ గౌడ్, ఆజాద్ చంద్రశేఖర్, పడిదం లింగన్న, కొత్త యాకయ్య, కొత్త అంతయ్య, దుండి వెంకటేశ్వర్లు, మంగీలాల్, పొట్యా, దైద వెంకన్న బేతమల్ల జయరాజ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరాఠీ బాలస్వామి 1 వార్డు సభ్యునిగా గెలిపించండి

- గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముచ్చపతి బాలయ్య ను గెలిపించండి

జగదేబాపూర్ డిసెంబర్ 7 తెలుగు వెలుగు :
మునిగడప గ్రామంలోని 1 వ వార్డ్ సభ్యునిగా పోటీ చేస్తున్న మరాఠీ బాలస్వామి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ అభివృద్ధిలో భాగం కావాలని కోరారు సర్పంచ్ అభ్యర్థి ముచ్చపతి బాలయ్య ను టూత్ పేస్ట్ పేస్ట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతోటి గెలిపించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు గ్రామ అభివృద్ధి, శుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి బాలస్వామి చేసిన కృషిని గుర్తించి, అతడిని మరికొన్ని అడుగులు ముందుకు నడిపించాలంటే ప్రజలు ఐక్యంగా నిలవాలని వారు అభిప్రాయపడ్డారు.గౌను గుర్తుకే ఓటు వేసి, బాలస్వామికి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరాఠీ వెంకటస్వామి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రేవా కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్

ఇటీవల మృతిచెందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేత రేవా కోటేశ్వరరావు కుటుంబాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. వరంగల్ బ్యాంక్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన సంజయ్.. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్ఎస్ఎస్‌లో కోటేశ్వరరావు తొలితరానికి చెందిన గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు. రేవాజీ మృతి వార్త చాలా బాధించిందన్నారు. ఉమ్మడి వరంగల్‌తో పాటు కరీంనగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ఆర్ఎస్ఎస్ విస్తరణకు ఆయన తీవ్రంగా కృషి చేసినట్లు గుర్తుచేశారు

# ప్రగతి ధర్మారంలో హొటల్ అంజమ్మ సేవలు..





- సర్పంచ్ బరిలో అంజమ్మ కుమారుడు శ్రీనివాస్ గౌడ్
- నాల్గు దశాబ్దాలుగా సేవ కార్యక్రమాలు.
- గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా.. అంజమ్మ సహాయం.
- సేవ, గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం:
- ప్రగతి ధర్మారం సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్

**ఉమ్మడి మెదక్ తెలుగు వెలుగు డిసెంబర్ 7:**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో హొటల్ అంజమ్మ తెలియని వారు ఉండరు. అంజమ్మ గత నాలుగు దశబ్దాలుగా తనకు తోచిన విధంగా గ్రామస్తులకు సహకారం అందిస్తూ మంచి పేరు సంపాదించారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో అంజమ్మ కుమారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవడం గ్రామ రాజకీయాలకు కొత్త ఊపునిచ్చింది. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమ శిక్షణతో పని చేస్తూ, గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారు. గతంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నారు. అయితే శ్రీనివాస్ గౌడ్ తల్లి హొటల్ అంజమ్మ గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా అంజమ్మ వెంటనే సహాయం అందించేవారని గ్రామస్థులు గుర్తు చేసుకుంటున్నారు. పెళ్లిళ్లకు పుస్తెమెట్టలు, బట్టలు, ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు భోజనం, మందులు అందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో అంజమ్మ దాదాపు ప్రతి ఇంటి మనస్సులో స్థానం సంపాదించింది. పేదలకు భరోసా, అవసరంలో అండగా నిలిచే ఆ అంజమ్మతనదైన విలువలు, మానవీయతను చాటుకున్నారు. గ్రామంలో అంజమ్మ పేరు చెప్పగానే "సాయం చేసే మనిషి" అనే గుర్తింపు వెంటనే వస్తుంది. ఈ సేవా పరంపరే ఇప్పుడు శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ పోరులో ప్రధాన బలం అవుతోంది. గ్రామ ప్రజలు చెబుతున్న మాటల్లోనూ ఇదే స్పష్టమవుతోంది. అంజమ్మ చేసిన సేవలు మేము మరవం. ఆమె కొడుకు శ్రీనివాస్ గౌడ్ కూడా అదే నిబద్ధతతో గ్రామం కోసం పని చేస్తాడు. ఈసారి ఆయన గెలుస్తాడని మా నమ్మకం పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. తమ కుటుంబం చేసిన సేవలకు ప్రతిఫలం ఇవ్వాలనే భావన గ్రామ ప్రజల్లో కనిపిస్తోంది. అంజమ్మ చేసిన మానవీయ సేవలు, శ్రీనివాస్ గౌడ్ నాయకత్వ సామర్థ్యం కలిసిపోవడంతో ఆయన విజయం సాధ్యం అని పలువురు పేర్కొంటున్నారు. ప్రగతి ధర్మారం సర్పంచ్ పోటీ ఈసారి సేవా విలువలు, విశ్వాసం, గ్రామాభివృద్ధి ఆధారంగా సాగుతుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలికలకు తృతీయ స్థానం


- అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్ ఛాంపియన్షిప్

**తెలుగు వెలుగు డిసెంబర్ 7**



నల్గొండ జిల్లా హాలియాలో జరిగిన 51వ అంతర్ జిల్లాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ స్థానం సాధించడం జరిగింది. విజయం సాధించిన క్రీడాకారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ (ఐఏఎస్) అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైస్ఓ పరంధామ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి కే.స్వాతిముత్యం , జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్ , సీనియర్ క్రీడాకారులు ప్రముఖులు పాల్గొన్నారు.

# శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**కూకట్‌పల్లి ,డిసెంబర్ 07: తెలుగు వెలుగు**

కూకట్పల్లి నియోజకవర్గం బోరబండ డివిజన్ పరిధిలోని రామాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి నామస్మరణలు, భజనలతో ఆలయ పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యసంపన్నంగా, సుఖసంతోషాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి సాకలి ఐలమ్మ విగ్రహ దాత

- దాతృత్వం చారిత్రక స్ఫూర్తికి మాజీ సర్పంచ్ నివాళి

**దంతాలపల్లి: డిసెంబర్ 7 (తెలుగు వెలుగు)**

- సమాజంలో దేశభక్తి, పోరాట స్ఫూర్తిని పెంపొందించాలనే మహోన్నత ఆశయంతో, మాజీ సర్పంచ్ శ్రీ నాగిరెడ్డి శైలజ వెంకటరెడ్డి తమ భక్తి భావంతో, సామాజిక బాధ్యతతో ఈ విగ్రహాన్ని దానం చేయడం అత్యంత ప్రశంసనీయం. ఈ దాతృత్వం కేవలం విగ్రహ స్థాపన మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు ఐలమ్మ గారి అగ్నిజ్వాల లాంటి ఆత్మవిశ్వాసాన్ని అందించే ఒక గొప్ప వారసత్వంగా నిలిచింది.
- చాకలి ఐలమ్మ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అగ్నిశిఖ -చాకలి ఐలమ్మ (సాకలి ఐలమ్మ) 1940-50 దశకాల్లో బానిసత్వం, దోపిడీ, దురాక్రమణకు వ్యతిరేకంగా గళమెత్తి, తెలంగాణ సాయుధ సంగ్రామానికి నాయకత్వం వహించిన తొలి మహిళా యోధురాలు.
- జమీందారీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి 'భూమి మా హక్కు!' అంటూ బలంగా నినదించి, నిప్పులాంటి ధైర్యంతో అప్పటి పెత్తందారీ వ్యవస్థను, నల్లా నర్సిరెడ్డి వంటి దౌర్జన్యపరులను మొట్టమొదటగా ఎదిరించిన అసమాన ధైర్యశాలి ఆమె.
- సామాజిక న్యాయం కోసం పోరాటం పేదలు, బానిసలు, కూలీల కోసం న్యాయం కోరుతూ జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె చురుకైన పాత్ర పోషించారు.
- మహిళా శక్తికి ప్రతీకగా పురుషులతో సమానంగా పోరాడగల శక్తి మహిళలకు ఉందనే అద్భుతమైన నమ్మకాన్ని, స్ఫూర్తిని సమాజానికి చూపిన సాహసమూర్తి ఐలమ్మ
- న్యాయం, మానవ విలువలు, సమానత్వం కోసం అహర్నిశలు పోరాడిన ఐలమ్మ గారి జీవితం నేటి యువతకు, ప్రతి ఒక్కరికీ శాశ్వత . ఆదర్శంగా ఉంది
- చైతన్యానికి మూర్తిమత్వం అయినా -చాకలి ఐలమ్మ వంటి వీరనారుల పోరాట గాథలను స్మరించుకోవడానికి, వారి స్ఫూర్తిని కొనసాగించడానికి జరిగిన ఈ విగ్రహ దానం సామాజిక చైతన్యానికి దోహదపడుతుంది.



-ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాత శ్రీ నాగిరెడ్డి వెంకటరెడ్డి గారికి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపుతోనే గ్రామం అభివృద్ధి చెందుతుంది : ఎమ్మెల్యే జారే

**తెలుగు వెలుగు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం జగ్గారం గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల 14వ తేదీన జరగనున్న నేపథ్యంలో స్థానిక ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని గెలుపు వ్యూహాలు అభ్యర్థుల ప్రచార పద్ధతులు ఓటర్లతో అనుసంధానం వంటి అంశాలపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పారదర్శకంగా ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఆ దిశగానే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని ఒకొక్క ఓటర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వపై ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. జగ్గారం గ్రామపంచాయతీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి పార్టీ అభ్యర్థి వంకా జానకీరాముడు మరియు వార్డు సభ్యుల ఘన విజయానికి సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి

**శేరిలింగంపల్లి, నవంబర్ 07: తెలుగు వెలుగు**



గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్ ని పేర్కొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు. రిజర్వేషన్లు కల్పించటంతో చాలా మంది విద్యా, రాజకీయాలు, వైద్యరంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. అసోసియేషన్ వారి అభ్యర్ధన మేరకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో రమేష్ వాలి బాల్ మరియు వాలి బాల్ నెట్ డొనేట్ చేయడం జరిగింది. కార్పొరేటర్ నాగేందర్ అన్న కూడా బీసి హాస్టల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను బహుమానంగా ప్రకటించారు. ముసలయ్య బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన మహనీయుల చిత్ర పటాలను సంఘానికి డొనేట్ చేశారు, అలాగే తలారి నర్సింలు అంబేద్కర్ పుస్తకాలను అందరికీ అంద జేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ అన్న అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ కోలా ప్రసాద్ , హైకోర్టు అడ్వకేట్ రాజేశ్వర్ రావు , బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్ , మాలాద్రి లు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన పుట్టుక నుండి మరణం వరకూ సమాజం లో ఉన్న అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేశారు అంటూ స్ఫూర్తివంతమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, అడ్వైసర్ డాక్టర్. ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ రంగుల ప్రవీణ్, ట్రెజరర్ సందీప్ , వైస్ ప్రెసిడెంట్ పీ. ఆనంద్, జాయింట్ సెక్రెటరీ, పీ. ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్, సలహాదారులు వెంకటేష్ , నర్సింహా, తుకారాం, దస్తగిర్, ఎజాస్, యేసు, రాములు, దేవ ప్రసాద్, గండయ్య, ఎర్రోళ్ల నర్సింహా, ఎర్రోళ్ల ఆనంద్ , తలారి నర్సింలు , అరుణ్ రాజ్ కొండేటి,జనచైతన్య అసోసియేషన్ మహిళా సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ వార్డులో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ

- గౌను గుర్తుపై ఓటు వేయండి
- గ్రామ అభివృద్ధికి న్యాయం చేయండి

**తెలుగు వెలుగు ములకలపల్లి**




ములకలపల్లి మండల కేంద్రంలో త్వరలో జరగబోయే ములకలపల్లి పంచాయతీ ఎన్నికలలో మొత్తం 20 వార్డులు ఉండగా రెండవ వార్డును బిఆర్ఎస్, టిడిపి బిజెపి జనసేన బలపరిచిన అభ్యర్థిగా కొయ్యల మంగ పోటీ చేయడం జరుగుతుంది. సిద్దల వెంకటేష్ అభ్యర్థిని బలపరచడం జరిగింది. దయచేసి అంబేద్కర్ నగర్ ప్రజలు ఆలోచించాలి అధికార పార్టీ రెండు సంవత్సరాల నుండి అంబేద్కర్ నగర్ కు చేసింది ఏమీ లేదు. కనీసం వచ్చి చూసిన నాయకుడే లేడు. ఈరోజు ఎలక్షన్ అని వస్తే ఎలా ఓటు వేస్తామని ప్రశ్నించడానికి గ్రామ ప్రజల సిద్ధంగా ఉన్నారు. మండలం మొత్తం సిసి రోడ్లు వేశారు వర్షాకాలంలో అంబేద్కర్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేదు. శంకుస్థాపన చేసి రోడ్లు వేయకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కావున ఈ పంచాయతీ ఎన్నికలలో రెండవ వార్డ్ అభ్యర్థిని గెలిపించాలని కొయ్యల మంగ అభ్యర్థించడం జరిగింది. గ్రామంలో ఉన్న టిడిపి జనసేన బిజెపి బిఆర్ఎస్ నాయకులు అంతా తనకు ఓటేయాలని ప్రార్థించారు. పార్టీ పిలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని బిఆర్ఎస్ యూత్ అన్నారు.

# కాంగ్రెస్ కు భారీ షాక్ కారెక్కిన 45 కుటుంబాలు





**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**- కాంగ్రెస్ నీ నమ్మినందుకు తగిన గుణపాఠం చెప్పారు అంటున్న ప్రజలు**

**దమ్మపేట, డిసెంబర్ 7 తెలుగు వెలుగు**

అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండలం,లో కాంగ్రెస్ కి ఊహించని భారీ షాక్ తగిలింది. మండలం,లోనిమారప్పగూడెం(పంచాయతీ), జలవాగు గ్రామంలో 45కుటుంబాలు కాంగ్రెస్ పార్టీనీ వీడి అశ్వారావుపేట నియోజకవర్గ, మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ మెచ్చా నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో :- రాంబాబు,తుర్రం రాముడు,కృష్ణ,తాటి ఏసు బాబు,తాటి ముత్యాలు,పూనం పోతురాజు,పూనం బద్రమ్మ, మహాలక్ష్మి,పొట్ట లక్ష్మీ, కుంజ పోలయ్య, మడివి గంగరాజు, చాపా శ్రీను, ఊకె చిన్నయ్య,తుర్రం వెంకటేష్, తదితర కుటుంబాలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పతనం గ్రామాలనుంచి మొదలైందని.కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయిందని.పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు గులాబీ జెండా నీడకోసం ఎదురుచూస్తున్నారని.కాంగ్రెస్ ప్రభుత్వంలో షో చెయ్యడం తప్ప పనులు చేసే పరిస్థితి కనపడడం లేదని.గత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో జలవాగు గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయించి 80% పనులు పూర్తి చేస్తే...2ఏండ్లుగా తారు పొయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని.నియోజకవర్గంలో అనేక రోడ్లు కేవలం తారు పోస్తే పూర్తవుతాయి. కానీ వాటిని పట్టించుకోవడం లేదని.ప్రజలు ఎటు పోతే మాకేంటి మేము దోచుకునే పనిలో ఉన్నామని అధికార పార్టీ వారు చిందులేస్తున్నారని.సుభిక్షంగా ఉన్న గ్రామాలు నేడు విల విలలడుతున్నా కన్నెత్తి చూసే వాడు లేడని.గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ 2 ఏండ్లుగా జరిగింది ఏమి లేదని.నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్,ఆళ్ల జంగం,కోర్స వెంకటేష్,కోర్స శ్రీను,చారగుల్ల నాగు, మోడియం ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే మనం ఇచ్చే ఘన నివాళి

**- జ్ఞాన మాల కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**





**కీసర, డిసెంబర్ 07, తెలుగు వెలుగు**

నవ భారత రాజ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో మనందరం నడవడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో కీసర మండల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 200వ జ్ఞాన మాల కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.."డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగానే కాక, సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. ఆయన కలలలోని భారతాన్ని నిర్మించడానికి యువత ముందుకు రావాలి. విద్య, సామాజిక చైతన్యం, హక్కుల పరిరక్షణఇవి అంబేద్కర్ చూపిన మార్గాలు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన అంబేద్కర్ జయంతి జరుపుకున్నట్టవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్,మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్,దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు రామ రావు, రామిడి విజయ రెడ్డి,జూపల్లి రవీందర్,నల్ల మధుసూదన్ రెడ్డి,ముద్దం వెంకటేష్ యాదవ్,చిక్కుడు రమేష్ ముదిరాజ్ దయానంద్ గౌడ్ మాజీ ఎంపీటీసీలు మేష్ గుప్తా,మచ్చని జంగయ్య యాదవ్ మహిళా నాయకురాలు కర్రే బాలమని సుమతి మాజీ వార్డ్ సభ్యురాలు అరుంధతి కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జూపల్లి సాయిలు బోయిన ప్రవీణ్, మచ్చని శ్రీశైలం యాదవ్, కందడి సత్తిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, పిన్నింటికృష్ణారెడ్డి, రాజు, మంచాల ప్రవీణ్,అభిలాష్ శర్మ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# భర్త చెందు గెలుపు కై భార్య విస్తృత ప్రచారం







**- మూడోసారి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం**

**- సారపాక పంచాయతీలో జోరుగా ప్రచారం**

**- భర్త చందు నాయక్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థన**

**బూర్గంపాడు,డిసెంబర్ 7 ( తెలుగు వెలుగు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తంగా మారాయి. పంచాయతీలో ఐటిసి కంపెనీ ఉండడంతో అభ్యర్థులందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నారు. అందరికీ భిన్నంగా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ధారావత్ చందు నాయక్ గెలుపు కొరకు వారి సతీమణి విజయలక్ష్మి విస్తృతంగా సారపాక పంచాయతీలో వాడవాడకి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త చందు నాయక్ గత రెండుసార్లు సారపాక పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందారని ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మూడవసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఇటువంటి సదవకాశాన్ని వినియోగించుకొని ప్రజల ఆశీస్సులతో మూడోసారి సర్పంచ్ గా గెలుపొంది తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అడుగడుగునా హారతులు పడుతూ మీరే కావాలి మీరే రావాలి అంటున్న సారపాక ప్రజలు. ప్రతి గ్రామంలో ఈ ఏడు సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియజేస్తున్నారని వారి సమస్యలని గెలుపొందిన వెంటనే చందు నాయక్ పరిష్కరిస్తారని వారు ప్రజలకు హామీ ఇచ్చారు మామ ధారావత్ రాజు 20 సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగారని అటువంటి కుటుంబంలో నా భర్త చందు నాయక్ రెండుసార్లు సర్పంచ్ గా గెలుపొందారని మూడోసారి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారని క్రికెట్ బ్యాట్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన చందు నాయక్ సతీమణి ధారావత్ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో స్వాతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్లు చందు నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్లు జీవిస్తా.. ప్రజా సేవలో తరిస్తా

వందేళ్లు జీవిస్తా.. తుదివరకు ప్రజాసేవలో తరిస్తానంటున్నారు ఈ 95 ఏళ్ల సర్పంచి అభ్యర్థి.. ఈయన మరెవరో కాదు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి.



హెచ్‌ఎస్సీ చదివిన ఆయన తుంగతుర్తి నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మామ దగ్గర ఆయుర్వేదం నేర్చుకొని గ్రామంలో ప్రజలకు ఉచిత ఆయుర్వేద వైద్యసేవలు అందించారు. సుదీర్ఘ జీవన ప్రయాణంలో ఎంతో మందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్ది ఉన్నత పదవులు అలంకరింపచేశానంటున్నారాయన. నాగారం సర్పంచిగా భారాస మద్దతుతో బరిలో నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడింది.. ఆయన మాటల్లో..నాగారంలో నా అన్న తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, నాగారం సమితి మొదటి అధ్యక్షుడితో కలిసి గ్రామాభివృద్ధికి పాటుపడ్డాను. గ్రామంలో అరవై ఏళ్ల క్రితమే రూ.3వేలు వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మించాను. ఆ రోజుల్లో పేదపిల్లలకు విద్యాబోధన చేశాను.

నియోజకవర్గంలో నాడు బంధుత్వం ఉండడం మూలంగా జెన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డిలతో ఒప్పందాలు చేయించి దివంగత మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడంలో కీలకంగా వ్యవహరించా. ఇప్పటి వరకు గ్రామంలో ఎలాంటి పదవి ఆశించకుండా ఎంతో మందిని సమితి అధ్యక్షులుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీగా తయారుచేశాను.

మితంగా తినడం, నడవడమే నా ఆరోగ్య రహస్యం. నాడు నాగారం నుంచి సూర్యాపేటకు నడిచే వెళ్లేవాడిని. ఎక్కడికి వెళ్లాలన్నా వందల కిలోమీటర్ల దూరం నడిచేవాడిని. నా శేష జీవితంలో గ్రామ పాఠశాలకు మళ్లీ పక్కా భవనం, గ్రంథాలయం, వాడవాడలా మినరల్ వాటర్ ప్లాంట్, అన్నివర్గాల వారు శుభకార్యాలు జరుపుకొనేందుకు ఫంక్షన్‌హాల్స్ నిర్మిస్తాను.

# కొమ్ముగూడెంలో క్షుద్ర పూజలు కలకలం.



- భయందోళ్లనలో



కొమ్ముగూడెం గ్రామస్థులు

**దమ్మపేట, డిసెంబర్ 7 (నీలం వార్త)**

దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెంధిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చెలామణి అవుతున్నా నారపోగు నాగరాజు నేడు ఉన్న టెక్నాలజీ యుగంలో మూడ నమ్మకలు పేరు తో అమాయకపు ప్రజలను నమ్మించి,వ%శీ%చిస్తు సంపాధనే లక్ష్యం తో వంచిస్తున్నా ఆ కెటుగాడు అతని వద్ద ఉన్నా తాంత్రిక మాయలు తో నిమ్మకాయలను గాల్లోకి లేపడం, క్షుద్ర పూజలు తో ప్రజలను నమ్మిస్తు బురిడి కొట్టిస్తున్న నారపోగు నాగరాజు చర్యలు వల్ల చుట్టు పక్కన చుట్టు పక్కాన ఉన్నా ప్రజలు భయబ్రాంతులను గురి అవుతూన్నరు.అధికారాలు ఆయన పై చర్యలు తిసుకోని ప్రశాంత వాతావరణం కల్పించాలనీ కోరుతున్నారు.ఓ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఉన్నా నాగరాజు ఇటువంటి వాటి పై చైతన్యం తెవలసిన వాడే తాంత్రిక విద్యా కి పాల్పడటం దారుణం అని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

# కాంగ్రెస్ కి షాక్ ఇచ్చిన యువ నాయకుడు.చిన్నశెట్టి

**దమ్మపేట, డిసెంబర్ 7 తెలుగు వెలుగు**

దమ్మపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిన్నశెట్టి మధు, ఆధ్వర్యంలో 6 కుటుంబాలు అశ్వరావుపేట, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు,సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు. బిఆర్ఎస్ లొ చేరిన నాయకులు చిన్నశెట్టి మధు,వాడపల్లి మణికంఠ,కొలికపోగు రమేష్, శ్యాంకూరి ఐజాక్,పరసా లక్కీ, నూత్తులపాటి నరేష్,కొయ్యల గౌరీ శంకర్, ఎన్.నవీన్ కుమార్, తదితరులు పార్టీలో జాయిన్ అయినారు. ఈ చేరికల కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం డిసెంబర్ 8 2025

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**

వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈనెల 5న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బీసీ జెఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుకై ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకు వెళ్లాలని, పార్లమెంటులో బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్షలను గౌరవించి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాటి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రస్తుత టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన చేశారని కానీ రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ఇకముందు జరిగే జెడ్పిటిసి, యంపిటిసి, కౌన్సిలర్ల స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కావున అదే తరహాలో అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నా అదేవిధంగా పార్లమెంటులో దేశ ప్రధాని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంటు స్థాపింపచేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని విన్నవించడం జరిగిందని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా దండ్రి సాంబయ్య ఏకగ్రీవ ఎన్నిక

**తెలుగు వెలుగు హసన్ పర్తి**

హనుమకొండ జిల్లా హసనపర్తి మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా దండ్రి సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు, యువత తమపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. తాను కొత్తపల్లి ప్రజల కోసం సేవచేయాలనే దృఢసంకల్పంతో పోటీ చేసినట్టు చెప్పారు. "మీ ఇంటి బిడ్డగా వచ్చాను%ఔ% మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటాను. మీ సమస్యలే నా సమస్య. గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యం" అని సర్పంచ్ దండ్రి సాంబయ్య మీడియాతో తెలిపారు.

# అర్వపల్లి సర్పంచ్‌గా అంబాల ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవం

**తెలుగు వెలుగు హసనపర్తి**

హసన్పర్తి మండలం అర్వపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి అంబాల ప్రభాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో



మాట్లాడిన ఆయన, తన ఎంపికలో కీలక పాత్ర పోషించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు, యువత చూపిన నమ్మకానికి ధన్యవాదాలు తెలిపిన ప్రభాకర్ గౌడ్, "మీ ఇంటి బిడ్డగా వచ్చాను%ఔ% మీ కష్ట సుఖాల్లో తోడుంటాను" అని చెప్పారు. గ్రామ సమస్యలను తన సమస్యలుగా భావించి, అర్వపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించేందుకు తాను కట్టుబడి ఉన్నానని కొత్త సర్పంచ్ అంబాల ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

# సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ

## – ఘన నివాళులు, బీసీ హక్కుల సాధనకు సంకల్పం

**తెలుగు వెలుగు హన్మకొండ**

హన్మకొండ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ఘనంగా జరిగింది. సాయిశ్వర చారి చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సారంగపాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, కో-కన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, వివిధ బీసీ సంఘాల నాయకులు, మేధావులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వక్తలు సాయి ఈశ్వర చారి ఆశయమే అయిన బీసీలకు రాజ్యాధికార హక్కుల సాధన కోసం సమైక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ అధిక స్థానాలు సాధించి ఆ గెలుపును సాయి ఈశ్వర చారికి నివాళిగా అర్పించాలని తీర్మానించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్రాన్ని డిమాండ్. కేంద్రం పట్టించుకోనిపక్షంలో ప్రైవేట్ బిల్లు ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించాలనే నిర్ణయం. రాజ్యాంగ సవరణతో బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్%-%9 లో చేర్చి



రాజ్యాంగబద్ధ హక్కులుగా మార్చాలని అభ్యర్థన. త్వరలో 500 మంది పాల్గొనే క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని ప్రకటించారు. వివిధ పార్టీలకు చెందిన బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసి ప్రత్యక్షంగా బీసీ ఉద్యమాల్లోకి రావాలని డిమాండ్. పలువురు మేధావులు మాట్లాడుతూ %-% "అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే బీసీ ఉద్యమం ముందుకు సాగుతుంది. మనం కోరుకున్న రాజ్యాధికార లక్ష్యం సాధ్యమవుతుంది" అని తెలిపారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ "పార్టీ విధానాలు ఎలా ఉన్నా%ఔ% బీసీల కోసం ముందుండి పోరాడుతాను" అని హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తు ఉద్యమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవికుమార్, నలుబోల సంజయ్, నారాయణగిరి రాజు, కేడల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లి అభివృద్ధికి నా సేవ అంకితం ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి

## – మేడిపల్లి సునీత మదన్ గౌడ్

**తెలుగు వెలుగు హసనపర్తి**

హనుమకొండ జిల్లా హసనపర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మేడిపల్లి సునీత%-%మదన్ గౌడ్ బరిలో నిలిచారు. గ్రామ ప్రజలను ఆశీర్వదించమని కోరిన సునీత%-%మదన్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజలకు సేవ చేయాలనే నిబద్ధతతోనే ఈ ఎన్నికల రంగంలోకి దిగాను. మీ



ఇంటి ఆడబిడ్డగా%ఔ% మీ సుఖదుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తిగా%ఔ% మీ సమస్యల్ని నా కుటుంబ సమస్యలుగా భావిస్తూ ముందుకు వస్తున్నాను," అని తెలిపారు. మల్లారెడ్డిపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రజలు తనకు ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లెల్లగడ్డ చెక్పోస్ట్ వద్ద పెను ప్రమాదం.. పోలీస్ జీప్ను ఢీకొట్టి లారీ బోల్తా

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం డిసెంబర్ 07**

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా జిల్లెల్లగడ్డ పోలీస్ చెక్పోస్ట్ వద్ద అర్ధరాత్రి సమయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. హనుమకొండ నుంచి హుస్నాబాద్ వైపు చేపల లోడుతో వస్తున్న లారీ, చెక్ పోస్ట్ వద్ద నిలిపివున్న పోలీస్ జీప్ను ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో పాటు పోలీస్ జీప్ సుమారు 200 మీటర్ల వరకు పంట పొలాల్లోకి దూసుకెళ్లింది అదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిన సమయంలో జీప్లో పోలీసు సిబ్బంది ఎవరూ



లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. లారీ డ్రైవర్, క్లీనర్కు స్వల్ప గాయాలు కాగా, వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీనివాస్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్రేన్ సాయంతో దెబ్బతిన్న వాహనాలను పక్కకు జరిపించి రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి దారి తీసిన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు

# మాజీ సర్పంచ్ మంగమ్మ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**తెలుగు వెలుగు వార్త ప్రతినిధి మహేశ్వర రెడ్డి పెనుబల్లి**

పెనుబల్లి మండలం మండలపాడు గ్రామానికి చెందిన ఎక్స్ బి ఆర్ స్ సర్పంచ్ తడికమల్ల మంగమ్మ ఈ రోజు ఉదయం అనారోగ్య నిమిత్తం మృతి చెందారు అట్టి విషయం తెలుసుకొని ఇంటివద్దకు వచ్చి పూల మాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సండ్ర వెంకట



వీరయ్య వారి వెంట ఎక్స్ ఎంపీటీసీ కాకటి ప్రకాష్ కోట ప్రభాకర్ ఎస్ కే గౌస్ మోరంపూడి మధు మాగం రాఘవాలు ఎటుకూరు శ్రీను మరకాల చంటి మరకాల వెంకీ మరకాల మధు దొంతిని భాస్కర్ రావు ఎటుకూరి నరసింహారావు పోతురాజు దానిల్ తదితరులు పాల్గోన్నారు

# అయ్యప్ప స్వామి పడిపూజ లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం డిసెంబర్ 7**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప స్వామి దీక్ష మాల స్వాములు తదితరులు పాల్గొన్నారు




# సర్పంచ్ బరిలో రేషన్ డీలర్

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**



చెన్నారావుపేట మండల కేంద్రం పాత ముగ్ధంపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బీసీ జనరల్ రిజర్వ్ కావడంతో పాత మొగ్దుంపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రేషన్ డీలర్ ఆకుల మనోర స్వామి కవిత ఇండిపెండెంట్ అభ్యర్థిగా శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.నేను గత 28 సంవత్సరాల నుండి రేషన్ షాపు నడుపుతున్నాను మాకు నామ మాత్రపు కమిషన్లతో జీవనాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలతో సంబంధాలు కలిగి ప్రతినెల ప్రజల ఆదరణ అభిమానాలు పొందుతూ కరోనా సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజా పంపిణీ చేయడం జరిగింది.ఏ పార్టీ అయినా ప్రజలతో కలిసి అందరితో 28 సంవత్సరాలు గ్రామ ప్రజల మధ్య ఉంటున్నాను మా కుటుంబం మూడు తరాల నుండి ( మా తాత. మా తండ్రి. నేను) ఏ పార్టీ జెండా మోయకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నాము.అయినా కూడా పార్టీ టికెట్ మూడు పార్టీలు మార్చిన వారికి డబ్బున్న వారికి ఇవ్వడం జరిగింది.ఇది ప్రజలు గమనించి మమ్ములను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# ఆదివాసి అమ్మ తాటి చంద్రకళ దశదినకర్మకు హాజరైన

## – ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

**తెలుగు వెలుగు హన్మకొండ**



హన్మకొండ పట్టణంలోని జులైవాడలో అశోక్ నగర్ కు చెందిన తాటి లక్ష్మయ్య సతీమణి తాటి చంద్రకళ దశదినకర్మకు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు హాజరై తాటి చంద్రకళ ఆదివాసీలకు అమ్మలాంటిదని అందరినీ సొంత తల్లి లాగా చూసుకుని గాని తన వద్దకు వచ్చినవారికి ఆశ్రయం కల్పిస్తూ ఎప్పుడు కడుపునిండా అన్నం పెట్టేదని ఆదివాసి యువకులకు అమ్మగా ఆదరించేదని ఎంతోమంది ఆమె సాన్నిహిత్యంలో విద్యావంతులై గొప్ప స్థానంలో ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేసినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ గట్టి ఎల్లయ్య కూడా పాల్గొని చంద్రకళ అమ్మని గుర్తు చేసుకున్నారు వీరితోపాటు ఆదివాసి కుల పెద్దమనిషి దలవాయి ఎట్టి సారయ్య చిడం రమేష్ యూక రాజు తాటి సూర్య తోపాటు ఆదిమాసి ఆదివాసి మహిళలు పెద్ద ఎత్తున హాజరైనారు.

# సైనిక సంక్షేమ నిధికి విరాళాలు ఇవ్వడం సామాజిక బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



నందిగామ కాకాని నగర్ కార్యాలయం నందు మాజీ సైనికుల వారి పిల్లల సంక్షేమానికి ఏర్పాటుచేసిన నిధికి విరాళాలు సేకరించే సదుద్దేశంతో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 7 న నిర్వహిస్తారని కుటుంబ సభ్యులకు దూరంగా కఠినమైన వాతావరణ పరిస్థితులు ఎదుర్కొంటూ సరిహద్దులో పహారా కాస్తూ మనందరినీ కంటికి రెప్పలా రక్షిస్తున్న సైనికులకు అందరం ఎంతో రుణపడి ఉన్నామని యుద్ధంలో గాయపడిన మరణించిన సైనికులకు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విరాళాలు సేకరిస్తున్న సైనికులకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనికులు వారి పిల్లలు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు

# సిద్ధిపేట జిల్లాలో...

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం



» కాంగ్రెస్ పార్టీకి...
కార్యకర్తలే కొండంత అండ
» అభివృద్ధి పథకాల... అమలు నిరంతర ప్రక్రియ
» జూబ్లీహిల్స్ గెలుపును స్ఫూర్తిగా తీసుకుందాం
» గ్రామాల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు
» సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకుందాం
» నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఏకగ్రీవ సర్పంచులకు సత్కారం
» రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**గజ్వేల్ డిసెంబర్ 07, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లాలో కార్యకర్తల బలానికి కొదవలేదని, అయితే పార్టీని బలోపేతం చేస్తూ పూర్వ వైభవం తెద్దామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు, ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంక్షారెడ్డితో కలిసి ఆయన సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ కాగా, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రెండేళ్ల పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటికోసం ఎదురు చూడగా, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించి వారి ముఖాల్లో సంతోషం చూస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా రూ 2 లక్షల పంట రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ 500 ల బోనస్, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల అమలు సాహసోపేతమని చెప్పారు. అయితే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై చైతన్యం చేయడం ద్వారా వారు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అంతంతమాత్రంగా ఉన్న కాంగ్రెస్ గెలుపును స్ఫూర్తిగా తీసుకోవాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపునిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ జిల్లా రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండగా, ఇప్పటికే పలు స్థానాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవమవడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విభేదాలను పక్కనపెట్టి సర్పంచ్ ఎన్నికలను సవాల్ గా తీసుకొని గెలిపించుకోవాలని, తద్వారా వచ్చే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో ఇచ్చిన హామీల అమలుతోపాటు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని గొప్ప పథకాల శ్రీకారం పై దృష్టి సారిస్తోందని వివరించారు.

# ఏ దీక్షలో లేని క్రమశిక్షణ అయ్యప్ప దీక్షలో ఉంటుంది

**పరిగిలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఊరేగింపు**
**ఏ మతం ఏ కులం లేకుండా మనుషులను ఏకం చేసి చూపేదే అయ్యప్ప దీక్ష : సంపత్ గురుస్వామి**
**ప్రపంచంలో మనుషులందరినీ ఏకం చేసే దీక్ష అయ్యప్ప దీక్ష: ప్రకాష్ గురుస్వామి**
**హిందూ బంధువులందరూ ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేశారు**





**తెలుగు వెలుగు (పరిగి)డిసెంబర్ 7**
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వాముల ఊరేగింపు గుడి నుండి మొదలుకొని పరిగిలోని ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వామి ఊరేగింపు ఆదివారం అంగరంగ వైభవంగా కొనసాగించారు. గురుస్వాములు సంపత్ గురు స్వామి , ప్రకాష్ గురుస్వాములు మాట్లాడుతూ....అయ్యప్ప స్వాముల ఊరేగింపు కార్యక్రమం ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం చాలా ఎక్కువ మంది స్వాములు పాల్గొని ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.అయ్యప్ప మాల అనేది సమాజంలో ఉన్న కుల మతాలకు అతీతం అని చెప్పవచ్చు అని అన్నారు. ప్రపంచంలో మనుషులందరినీ ఏకం చేసే దీక్ష అయ్యప్ప దీక్షని తెలిపారు.ఏ మతం ఏ కులం లేకుండా ప్రపంచంలో మనుషులను ఏకం చేసి చూపించేదే అయ్యప్ప దీక్షని అన్నారు. ప్రతి సంవత్సరం ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు అంగరంగ వైభవంగా చేశామని అదేవిధంగా ప్రతి సంవత్సరం ఎక్కువగా అయ్యప్ప మాలలు వేసుకోవాలని అన్నారు. సమాజంలో శాంతిని ఐక్యమత్యాన్ని సౌభ్రత్వాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. హిందూ బంధువులందరూ ఈ ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. అయ్యప్ప స్వాముల ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. స్వాములు అన్నదాన ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దోమ లక్ష్మణ్ గురు స్వామి, భీమాశంకర్ గురుస్వామి,ప్రేమ్ గురు స్వామి,డాక్టర్ చంద్రకాంత్ గురుస్వామి,రమేష్ గురుస్వామి, సాయిలు గురుస్వామి,దోమ చంద్రశేఖర్ గురుస్వామి, దోమ హరి గురుస్వామి, రవికాంత్ గురుస్వామి,రమేష్ గురుస్వామి, లక్ష్మణ్ గురు స్వామి, వినోద్ చారి గురు స్వామి,జ్యోతి గురు స్వామి, ముకుంద అశోక్ కుమార్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాలాది శ్రీనివాస్, ఘనేముని శ్రీనివాస్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ గూడా ప్రజలు “సర్పంచ్ గా శోభారాణి లింగం గౌడ్ ను ఏకగ్రీవంగా చేసుకుంటే బాగుండేదని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

**ఖానాపురం శోభారాణి లింగం గౌడ్ ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాడి .గ్రామ అభివృద్ధికి తోడ్పడతా**
**పదవి ముఖ్యం కాదు నాకు ప్రజలు ముఖ్యం అంటున్న ఖానాపురం శోభారాణి లింగం గౌడ్**
**బ్రాహ్మణగూడ గ్రామస్తుల చూపు శోభారాణి లింగం గౌడ్ వైపే మొగ్గు .**
**ఈ పదవి శోభారాణి లింగం గౌడ్ సాధించడం ఖాయమని గ్రామస్తులు కోరుచున్నారు**



**తెలుగు వెలుగు డిసెంబర్ 5సంగారెడ్డి జిల్లా**
హత్నూర మండలం బ్రాహ్మణగూడ గ్రామంలో ఈ సారి బి ఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సర్పంచి శోభారాణి లింగం గౌడ్ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థి శోభారాణి విజయం సాధించిన తరువాత బ్రాహ్మణగూడ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ముందు ఉంచుతానని అన్నారు శోభారాణి లింగం గౌడ్ అభివృద్ధి తోడ్పడతానని 12 వాగ్దానాలు మేనిఫెస్టో లో పెట్టారు శోభారాణి 1. మెయిన్ రోడ్డు నుండి ఊర్లో రోడ్డు వరకు మరమ్మత్తు .2 ఊర్లో వరకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం 3 గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి 4 వ్యవసాయం రైతు అభివృద్ధి 5 విద్యారంగం అభివృద్ధి 6 సామాజిక సాంస్కృతిక అభివృద్ధి 7 దేవాలయం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి హాల్ అభివృద్ధి 8 పండుగల నిర్వహణకు గ్రామ అభివృద్ధికి నిధులు 9 మన గ్రామంలో ఆడబిడ్డ జన్మిస్తే రూపాయలు ఐదువేలు అందజేస్తాను 10 ప్రతి నెల గ్రామసభ నిర్వహణ ఖర్చులన్నీటికీ వివరాలు ప్రజల ముందే ప్రకటించడం 11 గ్రామంలో ప్రతి సంవత్సరం బతుకమ్మకు అక్క చెల్లెళ్లకు బతుకమ్మ పండుగ సెలబ్రేషన్ ప్రత్యేక దృష్టి సౌకర్యం 12 అవినీతి రహిత పాలన ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం గల నిర్వహణకు గ్రామ అభివృద్ధి ఆరు నెలల తర్వాత నుండి 12 నెలల వరకు ఇచ్చిన మేనిఫెస్టో లో వాగ్దానాలు పూర్తి చేస్తానని శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు నేను ఇచ్చిన మేనిఫెస్టో వాగ్దానాలకు చేయకపోతే నా పదవికి రాజీనామా చేస్తానని శోభారాణి లింగం గౌడ్ తెలిపారు ఇచ్చిన మాట తప్పని బ్రాహ్మణ గూడ గ్రామస్తులకు పెద్దలకు చిన్న లకు అందరికీ నా విన్నపం శోభారాణి లింగం గౌడ్ ఊరు కోసం సేవ చేస్తానని తెలిపారు

# సేంద్రీయ వ్యవసాయంలో రైతు రత్న బిరుదు అందుకున్న కమ్మరి శివరామకృష్ణ చారి

**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 7**
కమ్మరి శివరామకృష్ణ చారి వ్యవసాయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత ప్రకృతి వ్యవసాయ విధానాలపై పరిశోధన చేస్తూ దీర్ఘా ఆయుష్ అనే సంస్థను ప్రారంభించారు.ప్రకృతి వ్యవసాయం లో వృక్షాయుర్వేదం, కృషి పరాశరము ఆధారిత వ్యవసాయపద్ధతులపై సేంద్రీయ ద్రావణాల పై దీర్ఘాఆయుష్ పరిశోధన జరుపుతోంది.వీటితో పాటుగా గో ఆధారిత ఉత్పత్తులు , కలకృతులపై పరిశోధన చేస్తూ, శిక్షణ కూడా ఇస్తుంది. దీర్ఘాఆయుష్ సేంద్రీయ వ్యవసాయ సేవలను గుర్తిస్తూ జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థలో శిక్షణ కేంద్రం కూడా లభించింది. దీర్ఘాఆయుష్ రైతులకు,యువతకు గ్రామీణ మహిళలకు సేంద్రీయవ్యవసాయం పంచగవ్య ఉత్పత్తులపై శిక్షణ



ఇస్తుంది.గ్రామీణ వనరులను ఉపయోగించి వ్యవసాయం ఉత్పత్తులు చేయడం పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం దీర్ఘాఆయుష్ లక్ష్యం.ఈ సేవలను గుర్తిస్తూ ఆసియన్ పిజిపిఆర్ సొసైటీ తెలంగాణ వ్యవసాయ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ లోని కన్హ శాంతి వనం లో నిర్వహించిన మహా కిసాన్ మేళ లో డిసెంబర్ - 3 న శివరామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పరిశోధన కు గాను రైతు రత్న పురస్కారం తెలంగాణ వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. రైతు రత్న బిరుదు అందుకున్న శివరామకృష్ణ చారిని పాఠశాల ప్రబంధ కారుని సభ్యులు, ప్రధాన చార్యులు కే.మల్లేష్ అభినందించారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి బ్యాగరి ప్రభాకర్

» గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం -



**గజ్వేల్ డిసెంబర్ 07 తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బ్యాగరీ ప్రభాకర్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మదిపూర్ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు, మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు గ్రామ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రజల ఆదరణ మాకే ఉంటుందని అనుభవం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు యువత మహిళలు,గ్రామ ఓటర్లు నాకు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు మద్దతు గా మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రచారం



**గట్టుప్పల.నవంబర్7.తెలుగు వెలుగు**
గట్టుప్పల గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ ను గెలిపించాలని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం కోరారు..వారికి మద్దత్తు గా పలు వార్డులో మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారం లో ప్రధాన అంశం గా గతంలో సర్పంచ్ గా ఉన్న నామని జగన్నాథం ఫార్మా కంపెనీకి అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి కి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు .వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గతంలో సర్పంచ్ గా ఉన్నపుడు డబ్బులు తీసుకుని ఫార్మా కంపెనీ కి అనుమతులు ఇచ్చారని మళ్ళీ వారిని గెలిపిస్తే ఫార్మా కంపెనీ పనులు పునప్రారంభం అవుతాయని యని అన్నారు. గతంలో గ్రామంలో బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్దే తప్ప కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనాలో ఒక్క అభివృద్ధి జరగలేదన్నారు.ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు

# తొమ్మిదో వార్డు అభివృద్ధి కి కృషి చేస్తా ఆశీర్వదించండి



» అభ్యర్థి నారని శిల్పా జగన్

**గట్టుప్పల. నవంబర్7. తెలుగు వెలుగు**
గట్టుప్పల గ్రామ 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నారని శిల్ప జగన్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి స్టూలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు వారు మాట్లాడుతూ 9వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం విద్యుత్ దీపాల ఏర్పాటు ప్రతి ఒక్కరి సంక్షేమా అభివృద్ధి కృషి చేస్తానని వార్డు ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని సీరియల్ నెం.3 స్టూలు గుర్తుకు ఓటెసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.ఈ ప్రచారం లో చేరుపల్లి కృష్ణ ,నేలాంటి వెంకటేశం,చేరుపల్లి నగేష్, నారని శ్రీను నేలాంటి రాజు,చేరుపల్లి రమేష్, కర్నాటి బాస్కర్, కర్నాటి మురళి,తదితరులు పాల్గొన్నారు

# అహ్మదిపుర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి శనిగరి మల్లేశం



**గజ్వేల్ డిసెంబర్ 07 తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శనిగరి మల్లేశం పోటీలో ఉన్నారు ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శనిగరి మల్లేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని,అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించండి అని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఒక్కసారి అవకాశం ఇస్తే మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , డీ సీ సి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# జపాన్ అభిమానుల కోరిక నెరవేరింది



ప్రభాస్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' రెండు భాగాల్ని కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఇండియాలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఈ నెల 12న జపాన్ ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే జపాన్‌లో సందడి చేస్తూ.. అక్కడి అభిమానులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా జపాన్ అభిమానుల కోరిక ఇప్పుడు నెరవేరిందంటూ ఆయనకు ఓ లేఖ రాశారు రాజమౌళి. దీన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు ప్రభాస్. "జపాన్‌లో అభిమానులకు నువ్వంటే ఎంత ఇష్టమో ఇప్పటికే నీకు అర్థమై ఉంటుంది. నీకు వారి అభిమానం చూసి ఆనందబాష్పాలు వస్తాయని నాకు తెలుసు. నేను జపాన్‌కి నాలుగు సార్లు వెళ్లాను. వెళ్లిన ప్రతిసారీ అందరూ నన్ను 'ప్రభాస్ ఎప్పుడు వస్తారు?' అని ఒక్కటే ప్రశ్న అడిగేవారు. ఇన్ని రోజులకు నా బాహుబలి అక్కడ సందడి చేస్తున్నాడు. జపాన్‌లోని మా అభిమానుందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నా" అంటూ ఆ లేఖలో రాసుకొచ్చారు రాజమౌళి. ప్రస్తుతం ఈ లెటర్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది.

# అన్న రియల్‌హీరో




సమాజానికి ఒక రియల్ హీరో అవసరమైనప్పుడల్లా అన్నగారిలా వచ్చే ఆ పోలీసు కథేమిటో తెలియాలంటే 'అన్నగారు వస్తారు' చూడాల్సిందే. కార్తి కథానాయకుడిగా నటించిన చిత్రమిది. కృతిశెట్టి కథానాయిక. నలన్ కుమారస్వామి దర్శకుడు. స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్, కామెడీ కథతో రూపొందిన ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీశ్‌శంకర్ శనివారం ఈ సినిమా ట్రైలర్‌ని ఎక్స్ వేదికగా విడుదల చేశారు. థియేటర్లో చూడాలనే ఆసక్తిని రేకెత్తించేలా ట్రైలర్ ఉందని ఆయన చిత్రబృందాన్ని అభినందించారు. ఇందులో కార్తి పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ఆ పోలీసు కథకీ, తెలుగు వాళ్లంతా అన్నగారు అని పిలుచుకునే ఎన్టీఆర్‌కీ సంబంధమేమిటన్నది ఈ సినిమాలో ఆసక్తికరమైన విషయమని ట్రైలర్ చాటుతోంది.

# ఓకే... గురు



సాయి చరణ్, ఉషశ్రీ జంటగా మణికంఠ తెరకెక్కించిన చిత్రం 'ఇట్స్ ఓకే గురు'. క్రాంతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకుడు మెహర్ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "ఓకే గురు అనేది ఒక మంత్ర. ఎన్ని సమస్యలొచ్చినా 'ఇట్స్ ఓకే' అని ముందుకెళ్లిపోతే జీవితం చాలా ఆనందంగా ఉంటుంది. దాన్నే ఈ చిత్రంలో చూపించాం. కచ్చితంగా ఇది అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుంది" అన్నారు దర్శకుడు మణికంఠ. నిర్మాత క్రాంతి ప్రసాద్ మాట్లాడుతూ.. "మంచి ప్రేమకథతో పాటు అన్ని రకాల భావోద్వేగాలున్న చిత్రమిది. ఒత్తిడిలో ఉన్న వాళ్లు ఈ సినిమా చూస్తే దాంట్లో నుంచి బయటకొచ్చేస్తారు" అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి చరణ్, మోహిత్, దామోదర్ ప్రసాద్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రష్మిక ఫేస్‌పై కలర్స్ ఎందుకు?
## రాహుల్ రవీంద్రన్ ఏమన్నారంటే



రష్మిక ప్రధాన పాత్రలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' . నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని మెచ్చిన ఓ అభిమాని.. క్లైమాక్స్ విషయంలో తనకున్న సందేహాన్ని ఎక్స్ వేదికగా బయటపెట్టాడు. ఈ మేరకు రష్మిక స్టిల్‌ను షేర్ చేస్తూ.. "క్లైమాక్స్‌లో రష్మిక ముఖం, దుస్తులపై అన్ని రంగులు చూపించడం ఎందుకు? 'అర్జున్‌రెడ్డి' సినిమాతో ఏదైనా కనెక్షన్ ఉందా?" అని రాహుల్‌ను ప్రశ్నించాడు. దానిపై దర్శకుడు స్పందించారు. ఏ సినిమాతోనూ సంబంధం లేదని తెలిపారు.

"భూమా (రష్మిక పోషించిన పాత్ర)ను అవమానించేందుకు విక్రమ్ (హీరో దీక్షిత్‌శెట్టి పాత్ర) ఆ రంగులు ఉపయోగిస్తాడు. దానిని స్వీకరించడాన్ని ఆమె నేర్చుకుంది. అది ఆమె జీవితంలో ఒక భాగమని తెలుసుకుంది. అదే భూమాను ధైర్యవంతురాలిగా చేస్తుంది. ఇంట్రావర్ట్ అయిన భూమా.. తర్వాత ఇలా కాలేజీలో అందరి ముందు మాట్లాడేందుకు వెనుకాడదు. అవమానించిన వ్యక్తికి లేని సిగ్గు తనకెందుకు? అన్న పాయింట్‌ని విజువల్‌గా చూపించేందుకే అన్ని కలర్స్ వాడాం" అని రాహుల్ వివరించారు.

'ది గర్ల్‌ఫ్రెండ్' కథేంటంటే?: భూమా దేవి అలియాస్ భూమా, విక్రమ్ పీజీ విద్యార్థులు. ఒకే కళాశాలలో వేర్వేరు కోర్సుల్లో చేరుతారు. తొలి పరిచయంలోనే ఒకరికొకరు నచ్చేస్తారు. విక్రమ్‌ని దుర్గ (అను ఇమ్మాన్యుయేల్) కూడా ఇష్టపడుతుంది. కానీ, విక్రమ్ మాత్రం భూమా తనని అమ్మలా చూసుకునే అమ్మాయని ఆమెనే ప్రేమిస్తాడు. ఆ మాటే విక్రమ్‌పైన భూమాకి మరింత ప్రేమని పెంచుతుంది. అలా చదువుకుంటూనే ప్రేమ ప్రయాణం చేసిన ఆ ఇద్దరూ పరస్పరం మరింత లోతుగా తెలుసుకున్నప్పుడు ఎలాంటి సంఘర్షణ ఏర్పడింది? ఆ ప్రయాణానికి ఒక విరామం కావాలని భూమా ఎందుకు అడగాల్సి వచ్చింది? అసలు ఈ ఇద్దరి మధ్య ప్రేమబంధం నిలిచిందా? లేదా? అన్నది ఈ సినిమా కథ.

# ట్రెడిషనల్ లుక్‌లో అనన్యా పాండే మెరుపులు.. వైరల్ అవుతున్న పట్టు చీర ఫొటోలు!

హిందీ, తెలుగు చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరిస్తున్న నటి అనన్య పాండే. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 2019లో వచ్చిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమా తోనే మంచి విజయాన్ని అందుకుంది. పునీత్ మల్హోత్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో టైగర్ షాప్, తారా సుతారియా, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషించారు.

ఆ తర్వాత 'పతి పత్నీ ఔర్ వో' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక 2022లో పూరీ జగన్నాథ్ దర్శకత్వం లో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన 'లైగర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిందీ ముద్దుగుమ్మ. భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఈ అమ్మడికి మళ్లీ తెలుగులో అవకాశాలు లభించలేదు.

ప్రస్తుతం హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ రెండు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది. సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్నా.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్రామర్ ఫోటోలతో హీట్ పుట్టించేస్తోంది. లేటెస్ట్ గా ట్రెడిషనల్ లుక్ లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆరెంజ్ కలర్ సిల్క్ శారీ.. దానికి కాంబి?నేషన్ లో ఆరెంజ్ కలర్ బ్లౌజ్ ధరించి తన అందంతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోలు మీడియాలో వైరల్ గా మారాయి. ముద్దుగుమ్మ అందాలకు ఫ్యాన్స్ ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.





# మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాలి: రానా దగ్గుబాటి

మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాల్సిందేనని నటుడు రానా దగ్గుబాటి అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని పేర్కొన్నారు. ముంబయిలో ఒక ఈవెంట్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రొడక్ట్ క్వాలిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే దేనికైనా తాను ప్రచారం చేస్తానని మరో ప్రశ్నకు బదులిచ్చారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. అందులో రానా కూడా ఉన్నారు. సీఐడీ సిట్ విచారణకు ఆయన నవంబరులో హాజరయ్యారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్నాకే ప్రచారం చేసినట్లు విచారణ అనంతరం మీడియాకు తెలిపారు. ఈ పరిణామాలనుద్దేశించి ముంబయి ఈవెంట్‌లో ప్రశ్నించగా.. రానా రియాక్ట్ అయ్యారు.నిర్మాతగానూ రానా బిజీగా ఉన్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా ఆయన నిర్మించిన 'కాంత' నవంబరులో విడుదలైంది. అందులో ఓ కీలక పాత్ర కూడా పోషించారు. మరోవైపు, శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న 'పరాశక్తి'లో కీలక రోల్ ప్లే చేశారు. ఈ మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# కర్మ సిద్ధాంతంతో..

నవీన్ చంద్ర, వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా సంజీవ్ మేగోటి తెరకెక్కించిన చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. బాలకృష్ణ మహారాణా నిర్మాత. రవిశంకర్, శరత్ లోహితశ్వ, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "కర్మ సిద్ధాంతంతో ముడిపడిన హారర్ థ్రిల్లర్ ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. త్వరలో నిర్మాణానంతర పనులు పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటిస్తాం" అన్నారు. ఈ సినిమాకి సంగీతం: ఆరోహణ సుధీంద్ర, సుధాకర్ మారియో, సంజీవ్ మేగోటి, ఛాయాగ్రహణం: ఎస్ఎన్ హరీశ్.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456